# మహానది

MAHANADI TELUGU DAILY

RNI No. TELTEL . 12/48343

రంగారెడ్డి | సంపుటి : 4 | సంచిక : 344 | ఎడిటర్ : మామిడి సోమయ్య | ఆదివారం | మార్చి | 15 | 2026 | పేజీలు : 8 వెల : రూ.2.00


### సింగపూర్ నుంచి డ్రోన్ల అక్రమ రవాణా..
## శంషాబాద్ లో 70 డ్రోన్లు పట్టివేత

**హైదరాబాద్,మార్చి,14:** రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో పెద్ద సంఖ్యలో డ్రోన్లను కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సింగపూర్ నుంచి అక్రమంగా తరలిస్తున్న దాదాపు 70 డ్రోన్లను ఈ రోజు పట్టుకున్నారు. రెండు వేర్వేరు విమానాల్లో వీటిని తరలిస్తున్న ముగ్గురు ప్రయాణికులను గుర్తించిన అధికారులు.. వారిని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన ఈ డ్రోన్ల విలువ సుమారు 50 లక్షల రూపాయల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. అంత పెద్ద మొత్తంలో డ్రోన్లను ఎందుకు తీసుకువస్తున్నారు? దీని వెనుక ఎవరి హస్తంఉందనే కోణంలో అధికారులు విచారణ జరుపుతున్నారు. మరోవై పు, పశ్చిమాసియా దేశాల్లో యుద్ధం ముదురుతుండటం వల్ల అక్కడి గగనతలాన్ని మూసివేయడంతో శంషాబాద్ ఎయిర్ పోర్టుపై తీవ్ర ప్రభావం పడింది. భద్రతా కారణాల దృష్ట్యా హైదరాబాద్ నుంచి వి విధ అంతర్జాతీయ దేశాలకు వెళ్లాల్సిన విమాన సర్వీసులను అధికారులు రద్దు చేశారు. శనివారం ఒక్కరోజే మొత్తం 13 అంతర్జాతీయ విమాన సర్వీసులు నిలిచిపోయాయి.

# ఆశలన్నీ బడ్జెట్‌పైనే!

- హెల్త్ స్కీం, డీఏలు, పీఆర్సీ ప్రకటిస్తారా? మళ్లీ 'చేయి'స్తారా?
- పెండింగ్ బిల్లుల కేటాయింపులను రూ.700 కోట్ల నుంచి రూ.1,500 కోట్లకు పెంచాలంటున్న ఉద్యోగులు
- సీపీఎస్ రద్దు హామీ ఏమైందని ప్రశ్నిస్తున్న సంఘాలు
- బడ్జెట్ సమావేశాల్లో శుభవార్త కోసం ఎదురుచూపు




హైదరాబాద్, మార్చి 14

దీర్ఘకాలికంగా పేరుకుపోయిన పెం డింగ్ సమస్యల పరిష్కారం కోసం ఉద్యో గ, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎదురుచూస్తున్నారు. ఈ బడ్జెట్ సమావేశాల్లోనై నా తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కళ్లల్లో ఒత్తులు వేసుకొని మరీ ఆశగా చూస్తున్న పరిస్థితి ఉం ది. ఈనెల 16 నుంచి జరిగే బడ్జెట్ సమావేశాల్లో రా ష్ట్ర ప్రభుత్వం తమకేమైనా తీపికబురు చె ప్పకపోతుందా అని భావిస్తున్నారు. రెండున్నరేండ్లుగా ప్రభుత్వం తమకు ఇచ్చి న హామీల్లో ఏదైనా ప్రకటించే అవకాశం ఉ న్నట్టు తెలుస్తున్నది. ఉద్యోగులు కోరుకుంటున్న వాటిల్లో ప్రధానంగా క్యాష్‌లెస్ ఎంప్లాయీస్ హెల్త్ స్కీం, పెండింగ్ డీఏ లు, పెండింగ్ బిల్లులు, పీఆర్సీని ప్రకటించడంతోపాటు కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీం (ఓపీఎస్) అమలు చేయాలని కోరుతున్నారు. వీటిని పరిష్కరించాలని రెండున్నరేండ్లుగా డిమాండ్ ఉంది. ఉద్యోగుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో గతంలో జేఏసీ నేతలు ఉద్యమ కార్యాచరణను కూడా ప్రకటించారు. అయితే ప్రభుత్వం జేఏసీ నేతల తో చర్చలు జరిపి పలు ఆర్థికేతర సమస్యలను పరిష్కరించడంతోపాటు నెలకు రూ. 700 కోట్లకుపైగా పెండింగ్ బిల్లులను ఆరేదు నెలలుగా విడుదల చేస్తుండటం తో కార్యాచరణను వాయిదా వేసుకున్న విషయం తెలిసిందే.




### ఇది సుందరీకరణ కాదు..
## భూముల ఆక్రమణ పథకం

- మూసీని మురికికూపంగా మార్చింది.. ముమ్మాటికి కాంగ్రెస్సే
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వర్సెస్ పబ్లిక్ పాయింట్ ప్రజెంటేషన్
- ముక్కు నేలకురాసి ప్రజలకు క్షమాపణ చెప్పి పాపం కడుక్కోవాలి
- ఆరు గ్యారెంటీలకు డబ్బుల్లేవంటూనే మూసీ అభివృద్ధికి రూ. 1.5 లక్షల కోట్లా?
- 3,300 ఎకరాల భూమి, రూ. 1.5 లక్షల కోట్లపై రేవంత్‌రెడ్డి కన్ను
- ప్రాజెక్టులో అవినీతిని, ఇండ్ల కూల్చివేతను అడ్డుకుంటాం: బీఆర్ఎస్ నేత కేటీఆర్

హైదరాబాద్, మార్చి 14

ఖజానాలో డబ్బులు లేవంటూనే, వేలకోట్ల రూపాయలతో మూసీ ప్రాజెక్టును చేపడతానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి వ్యవహారం చాలా వింతగా ఉందని అన్నారు. తినడానికి మెతుకు లేదు కానీ మీసాలకు సంపెంగ నూనె అన్నట్లుగా ఆయన తీరు ఉందని ఎద్దేవా చేశారు. మూసీ సుందరీకరణ పేరుతో వేల కోట్లు దండుకుంటామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని ఒకవైపు చెబుతూనే, మరొకవైపు మూసీ ప్రాజెక్టును చేపడతానని చెప్పడమేమిటని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా మూసీ సుందరీకరణ చేపట్టారని వెల్లడించారు. అసలు మూసీ మురికి కూపంగా మారింది కాంగ్రెస్ హయాంలోనే అని ముఖ్యమంత్రి గుర్తించాలని అన్నారు. మూసీ పునరుజ్జీవంపై కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.నిన్న ముఖ్యమంత్రి మాట్లాడిన సమయంలో, మూసీ బాధితులకు ఉపశమనం ఇచ్చే ప్రకటన ఏదైనా చేస్తారా అని చూశామని, కానీ ఆ ప్రస్తావనే లేదని విమర్శించారు.ప్రభుత్వం వద్ద నిధులు లేవని ముఖ్యమంత్రి చెబుతున్నారని, రైతుబంధు, రిటైర్డ్ ఉద్యోగులకు కూడా ఇచ్చేందుకు డబ్బులు లేవని చెప్పారని, కానీ ఇప్పుడు మూసీ ప్రాజెక్టు పూర్తి చేసి తీరుతానని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు.

### గ్యాస్ పై కాంగ్రెస్
## తప్పుడు ప్రచారం

- 2011 నాటి ఫొటోతో గ్యాస్ పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోంది: కిరణ్ రిజిజు
- పాత ఫోటోలను అడ్డుపెట్టుకుని ప్రజలను తప్పుదోవ పట్టించేలా తప్పుడు ప్రచారం

న్యూఢిల్లీ,మార్చి14,



ఇరాన్ సంక్షోభం నేపథ్యంలో ఇంధన కొరతపై కాంగ్రెస్ పార్టీ అనవసర భయాందోళనలు సృష్టిస్తోందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తీవ్రంగా విమర్శించారు. పాత ఫోటోలను అడ్డుపెట్టుకుని ప్రజలను తప్పుదోవ పట్టించేలా తప్పుడు ప్రచారం చేస్తోందని శనివారం ఆరోపించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఓ పోస్ట్ చేశారు.




### బంకులకు కేంద్రం
## వార్నింగ్

- లూజ్‌గా పెట్రోల్ అమ్మొద్దు..
- దేశవ్యాప్తంగా అన్ని పెట్రోల్ బంకుల్లో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయి
- ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ముందు జాగ్రత్తగా పెట్రోల్, డీజిల్‌ను సీసాలు, డబ్బాలు వంటి విడి పాత్రలలో నిల్వ చేసుకోవడంపై కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన జారీ చేసింది. అదే సమయంలో, దేశవ్యాప్తంగా అన్ని పెట్రోల్ బంకుల్లో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది.

### ఏపీలో ఆరు నెలల్లో
## స్థానిక ఎన్నికలు

అమరావతి,మార్చి14,



ఏపీలో మరోసారి ఎన్నికల వాతావరణం నెలకొననుంది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను రానున్న ఆరు నెలల్లో నిర్వహించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం సిద్ధమవుతోంది. శుక్రవారం జరిగిన మంత్రివర్గ సమావేశం అనంతరం మంత్రులతో ప్రత్యేకంగా భేటీ అయిన చంద్రబాబు ఈ కీలక ప్రకటన చేశారు.

### తెలంగాణ రాష్ట్రంలో ఆల్‌టైమ్ గరిష్ఠానికి
## విద్యుత్ వినియోగం

- తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ వినియోగం రికార్డు స్థాయికి చేరుకుంది
- ఈ నెల 13వ తేదీన 341 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం
- రాష్ట్రంలో రోజురోజుకీ విద్యుత్ డిమాండ్

హైదరాబాద్,మార్చి14,)



తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ వినియోగం రికార్డు స్థాయికి చేరుకుంది. రాష్ట్రంలో ఈ నెల 13వ తేదీన 341 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరిగింది. దీనితో తెలంగాణలో వినియోగం ఆల్ టైమ్ గరిష్ఠానికి చేరుకుంది. వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు అధికం కావడం, వ్యవసాయ రంగానికి విద్యుత్ వినియోగం పెరగడంతో రాష్ట్రంలో రోజురోజుకీ విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది.

## మాది పీపుల్ ఫ్రెండ్లీ ప్రభుత్వం...

అమరావతి,మార్చి14,

తమది 'పీపుల్ ఫ్రెండ్లీ ప్రభుత్వం' అని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పనిచేస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఆయన అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు నియోజకవర్గంలోని మారుమూల గిరిజన గ్రామం నందిగరువులో పర్యటించారు. ఈ సందర్భంగా గిరిజనులతో 'మాట-మంతి' కార్యక్రమం నిర్వహించి, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. "గత ప్రభుత్వంలో కనీసం సమస్యలు చెప్పుకోవడానికి కూడా ప్రజలు భయపడేవారు. కానీ ఇప్పుడు ప్రభుత్వ యంత్రాంగమే మీ గడప వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకునేలా పాలనను ప్రక్షాళన చేశాం. మీరు కష్టాలు చెప్పుకోవడానికి రోడ్ల మీదకు రాకముందే వాటిని పరిష్కరించడానికి మేము సిద్ధంగా ఉన్నాం" అని భరోసా ఇచ్చారు.గత ప్రభుత్వం నిధులు మళ్లించడం వల్లే ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని పవన్ కల్యాణ్ ఆరోపించారు. "జలజీవన్ మిషన్ పథకంలో రూ.4 వేల కోట్లు దుర్వినియోగం చేశారు. కానీ మేము అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే ఏజెన్సీ గ్రామాల్లో 460 కిలోమీటర్ల మేర రోడ్లు నిర్మించాం. గిరి శిఖర గ్రామాల్లో గర్భిణీలు పడుతున్న డోలీ కష్టాలు ఇక కనిపించకూడదన్నదే మా లక్ష్యం" అని వివరించారు.



# జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన పదో తరగతి పరీక్షల నిర్వహణ

## - అదనపు కలెక్టర్ నాగేష్



**నర్సాపూర్,మహానది న్యూస్, మార్చి14:** మెదక్ జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగాయని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్ అన్నారు. శనివారం నర్సాపూర్ లో నిర్వహిస్తున్న పదో తరగతి వార్షిక పరీక్షా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ సక్రమంగా జరుగుతున్న తీరు పరీక్షా కేంద్రంలో ఉన్న సౌకర్యాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా హాళ్లను సందర్శించి, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అవసరమైన ఏర్పాట్లును అధికారులను అడిగి తెలుసు కున్నారు. తాగునీరు, విద్యుత్, పరిశుభ్రత, భద్రత వంటి మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రశాంతంగా కట్టుదిట్ట మైన భద్రత ఏర్పాట్ల నడుమ పదో తరగతి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. పరీక్షలు పారదర్శకంగా, ఎటువంటి అవకతవకలు లేకుండా నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందనిఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంట తాసిల్దార్ శ్రీనివాస్ పరీక్షా కేంద్రాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మెగా జాబ్ ఫెయిర్‌కు యువత భారీ స్పందన






**హైదరాబాద్,మహానది న్యూస్, మార్చి 14:** "నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఇటువంటి జాబ్ ఫెయిర్లు ఉపయోగపడతాయి. యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకుని అవకాశాలను వినియోగించుకోవాలి" అని మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి అన్నారు. నిపుణ హ్యూమన్ డెవలప్మెంట్ సొసైటీ, కేశవ్ మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం హైదరాబాదులోని నారాయణగూడ కేశవ్ మెమోరియల్ విద్యాసంస్థల ఆవరణలో నిర్వహించిన మెగా జాబ్ ఫెయిర్‌ను జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగ యువత సరైన మార్గదర్శకత్వంతో ముందుకు సాగితే మంచి అవకాశాలు పొందగలరన్నారు. ఉపాధి అవకాశాలను కల్పించే కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.నిపుణ హ్యూమన్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ సుభద్ర మాట్లాడుతూ పదో తరగతి నుంచి పీజీ వరకు చదివిన అభ్యర్థులకు వివిధ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ జాబ్ ఫెయిర్ నిర్వహించినట్లు తెలిపారు. మెగా జాబ్ ఫెయిర్‌కు మొత్తం 4,733 మంది అభ్యర్థులు హాజరయ్యారు. అందులో 743 మంది ఎంపిక కాగా, 1,219 మంది తదుపరి ఇంటర్వ్యూ దశకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో కేశవ్ మెమోరియల్ విద్యాసంస్థల కార్యదర్శి సుబ్రహ్మణ్యం శ్రీధర్ రెడ్డి, నిపుణ హ్యూమన్ డెవలప్మెంట్ సొసైటీ ప్రతినిధి కీర్తన్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ సమస్యలపై చర్చించాలి

## -ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత



**నర్సాపూర్ ,మహానది న్యూస్, మార్చి 14:** త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ ల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని శనివారం నర్సాపూర్ లో ఎమ్మెల్యే సునీత రెడ్డికి సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణ మాట్లాడుతూ,ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అంగన్వాడీ లకు నెలకు 18 వేల వేతనం పెంచాలని, ఇతర సమస్యల పరిష్కారం కోసం ఐసిడిఎస్ కు సరిపడా నిధులు కేటాయించాలనీ, ఎన్ఇపి చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ, 2026 ఎడ్యుకేషన్ పాలసీని సవరించాలనీ, ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే నిర్వహించాలనీ అన్నారు. మార్చి 16 నుంచి ఒక పూట బడిని నిర్ణయించాలనీ, టీచర్స్, హెల్పర్స్ ఇద్దరికి ఒకేసారి మే నెలంతా సెలవులు ఎలాంటి ఆటంకాలు లేకుండా అమలు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ గత 50సం॥ల నుంచి పేద ప్రజలకు సేవలందిస్తున్నారు. వీరంతా మహిళలు, బడుగు, బలహీన వర్గాలకు చెందినవారే అత్యధికులు ఉన్నారని, నేటికీ వీరికి ఎలాంటి చట్టబద్ధసౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదురకొంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు . సమస్యల పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ 11 నుంచి అక్టోబర్ 4 వరకు 24 రోజులు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు నిరవధిక సమ్మె చేశారన్నారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని, అనంతరం వచ్చిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో అంగన్వాడీల టీచర్స్, హెల్పర్లకు రూ.18,000/-ల వేతనం పెంచుతామని, పిఎఫ్ సౌకర్యం కల్పిస్తామని తెలియజేశారనీ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినా, అనేక హామీలు ఇచ్చిన,నేటికి వేతనాలు పెంచలేదాన్నారు . 24 రోజుల సమ్మె వేతనాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, మిని టీచర్స్ ఎరియర్స్, పిఆర్సి ఎరియర్స్ తదితర డబ్బులు సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉండటం వల్ల అంగన్వాడీ ఉద్యోగులు ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఖాళీ పోస్టుల భర్తీ తదితర సమస్యలు పెండింగ్లో ఉన్నాయి వీటన్నింటినీ పరిష్కరించే విధంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నిధులు పెంచాలని కోరారు. పై అంశాలతో పాటు ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఎస్ఈపి-2020చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తీర్మానం చేయాలని, రాష్ట్రంలో తెచ్చిన 2026 ఎడ్యుకేషన్ పాలసీని సవరించాలని, ప్రీ ప్రైమరీ పిఎంశ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే కొనసాగించడం ద్వారా ఐసిడిఎస్ రక్షణతో పాటు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కదారి నాగరాజు, అంగన్వాడీ టీచర్లు ఉన్నారు.

# ముగిసిన పలుగు మీది పోచమ్మ తల్లి జాతర ఉత్సవాలు

## -అంగరంగ వైభవంగా బండ్ల ఊరేగింపు



నర్సాపూర్, మహానది న్యూస్, మార్చి 14: సంగారెడ్డి జిల్లా, హత్నూర మండల పరిధిలోని షేర్ఖాన్ పల్లి గ్రామ సమీపంలోని పలుగు మీది పోచమ్మ తల్లి జాతర ఉత్సవాలు శనివారం ముగిశాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు శనివారం బండ్ల ఊరేగింపు కార్యక్రమం డప్పు చప్పుట్ల మధ్య, శివసతుల, పోతరాజుల విన్యాసాల మధ్య బండ్ల ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి మాచర్ల దేవానందం, పూజారి శ్రీకాంత్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గౌడులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

## - కంఠమహేశ్వర దేవాలయ శంకుస్థాపనలో పాల్గొన్న జై స్వరాజ్ పార్టీ అధినేత కేఎస్ఆర్ గౌడ



**హైదరాబాద్, మహానది న్యూస్,మార్చి 14:** గౌడీకం నిర్వహించే గౌడ కులస్తులను వనం మైసమ్మ, కంఠ మహేశ్వరులు చల్లంగా చూడాలని, వారి వృత్తిలో ఆ దైవం నిరంతరం అండగా నిలిచి వారి సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలని జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ పేర్కొన్నారు. గౌడ వృత్తిదారులు తాటి చెట్టు మీద నుంచి పడి మరణించే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోందని, తక్షణమే వారికి రక్షిత యంత్రాలు అందివ్వాలని ఆయన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ గౌడ కులస్తులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేనిచో వచ్చే ఎన్నికల్లో వారి ఆగ్రహానికి గురి కావాల్సి ఉంటుందని కేఎస్ఆర్ గౌడ హెచ్చరించారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని నాయకన్ గూడెం గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ శ్రీ సురమాంబ కంఠమహేశ్వర దేవాలయ శంకుస్థాపనలో జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ శనివారం పాల్గొని పూజలు నిర్వహించారు. తాను గెలిచిన వెంటనే గౌడుల డిమాండ్లను తీరుస్తానని చెప్పి రెండున్నర ఏళ్లవుతున్నా సీఎం రేవంత్ నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని ఆయన తెలిపారు. నాయకన్ గూడెం గ్రామ గౌడ నాయకులు మండవ నర్సయ్య, దొంతగాని నర్సయ్య, గ్రామ మాజీ సర్పంచ్ కాసాని సైదులు, మండవ వీర నాగులు, బుడిగ వెంకన్న, టీచర్ మండవ నర్సయ్య, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, కాసాని నరేష్, గుండు వెంకట నారాయణ, బెల్లంకొండ నర్సింహా రావు, కాసాని నాగేశ్వరరావు, మండవ శ్రీరాం, మండవ సైదులు, మండవ అంజయ్య స్వామి, మండవ తిరుపతి, గునిగంటి నాగయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు.

# ఘనంగా అక్షర స్కూల్ వార్షికోత్సవం

## - ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు






**నర్సాపూర్, మహానది న్యూస్, మార్చి 14:** నర్సాపూర్ పట్టణంలోని అక్షర స్కూల్ వార్షికోత్సవం శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు, ఈ వార్షికోత్సవం సందర్భంగా పాఠశాలకు చెందిన విద్యార్థులు డిజె పాటల మధ్య నిర్వహించిన డ్యాన్సులు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ తారా సింగ్ మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి పాఠశాలకు, ఉపాధ్యాయు లకు, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. విద్యార్థులకు తల్లిదండ్రులు జన్మనిస్తే వారి భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు నల్లగండ్ల అశోక్ కుమార్, రామ్మోహన్, సందీప్ కుమార్ ,రమ్య ,స్రవంతి, ప్రిన్సిపాల్ సుమిత్ర, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఉపాధ్యక్షులుగా ఎంబి విజయ్ కుమార్ యాదవ్



హైదరాబాద్, మహానది న్యూస్,మార్చి 14: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఉపాధ్యక్షులుగా ఎంబి విజయ్ కుమార్ యాదవ్ నియమితుల య్యారు. విజయ్ కుమార్ యాదవ్ నియామకాన్ని ఉద్యోగుల సమాఖ్య జాతీయ అధ్యక్షులు ఎం. రాఘవయ్య, ప్రధానకార్య దర్శి ఎన్ఎస్ పిల్లై నిర్ధారించారు. ఐఎన్ టియుసి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల చీఫ్ వైస్ ప్రెసిడెంట్ గా విజయ్ కుమార్ యాదవ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ గవర్నింగ్ బాడీ సభ్యుడిగా సేవలందిస్తూ కార్మికుల సంక్షేమం, భద్రత కోసం ఆయన కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం నారాయణగూడలోని ఐఎన్ టియుసి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్యలో అనుభవజ్ఞులైన నాయకులను నాయకత్వంలో చేర్చడం ద్వారా సంస్థ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఇది దోహదపడు తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎం.రాఘవ య్యకు, ఎన్ఎస్ పిల్లైకి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# మళ్లీ పడిపోయిన టమాటా ధరలు



తిరుపతి, : ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి టమాటా ధరలు భారీగా పడిపోయాయి. పంటను మార్కెట్‌లకు తీసుకొచ్చిన రైతులు ధరలు పతనం కావడంతో ఆందోళనలో ఉన్నారు. కనీసం కోత, రవాణా ఖర్చులకు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది రైతులు టమాటా కోతను వాయిదా వేశారు. రాష్ట్రంలోని మార్కెట్‌లలో మరీ దారుణంగా కేజీ టమాటా ధర రూ.5 నుంచి రూ.10లోపే ఉందని చెబుతున్నారు రైతులు.చాయ్ కంటే చీప్.. కేజీ రూ.10లోపే.. ఇది ఏపీలో టమాటా సాగు చేసిన రైతుల పరిస్థితి. గతేడాది కొన్ని నెలల పాటూ సిరులకు కురిపించి టమాటా ధరలు.. ఇప్పుడు మాత్రం దారుణంగా పడిపోయాయి. మార్కెట్‌లలో కేజీ టమాటా ధర రూ.5 నుంచి రూ.10లోపే ఉంది. ఈ ధరలు దారుణంగా పడిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. టమాటా కోత, రవాణా చేసినందుకు అయ్యే ఖర్చు కూడా మిగలడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటను మార్కెట్‌కు తరలించినా ఉపయోగం లేకుండా పోతోంది అంటున్నారు. ఒక్కసారిగా ధరల పడిపోవడంతో ఆందోళనలో ఉన్నారు. అయితే జనాలు మాత్రం టమాటా ధరలు తగ్గిపోవడంతో పండగ చేసుకుంటున్నారు.జనవరి మొదటి వారంలో టమాటాలు కేజీ రూ.10 నుంచి రూ.20 మధ్య పలికాయి. ఇప్పుడేమో దారుణంగా కేజీ రూ.5 నుంచి రూ.10 మధ్య పలుకుతున్నాయి. అయితే వ్యాపారులు రిటైల్‌గా కేజీ రూ.15 నుంచి రూ.20కు టమాటాను విక్రయిస్తున్నారు. కానీ దారుణంగా రైతుల నుంచి మాత్రం తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నారు. టమాటా పంట నాణ్యత సరిగా లేకపోవడంతోనే ధరలు తగ్గాయంటున్నారు వ్యాపారులు. మార్కెట్‌కు వస్తున్న సరుకు మొదట్లో వచ్చినంత నాణ్యత లేదని.. అందుకే తిరస్కరిస్తున్నట్లు చెబుతున్నారు.రైతులు మాత్రం వ్యాపారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ క్రమంలో మార్కెట్లకు వచ్చే టమాటా పంట కూడా తగ్గింది అంటున్నారు. టమాటా ధరలు దారుణంగా పడిపోవడంతో చాలామంది రైతులు కాయల్ని కోసే సాహసం చేయడం లేదు. ఇటీవల టమాటా సాగు చేసిన రైతులది కూడా ఇదే పరిస్థితి. టమాటా సాగు కోసం భారీగా పెట్టుబడులు పెట్టామని.. ఇప్పుడు ధరలు తగ్గడంతో కనీసం ఖర్చులకు కూడా డబ్బులు రావడం లేదంటున్నారు.

# రంజాన్ పండుగ సందర్భంగా.. మహిళలకు నిత్యవసర సరుకులు, చీరలు పంపిణీ



**హైదరాబాద్,మహానది న్యూస్,మార్చి 14:** రంజాన్ పండుగ సందర్భంగా.. అన్వర్ ఉల్ ఉలూశీ ఇన్ స్టిట్యూషన్స్ సెక్రటరీ నవాబ్ మహబూబ్ అలంఖాన్ ఆధ్వర్యంలో అంబర్ పేట ఏకే ప్లాజా ఫంక్షన్ హాల్ లో శనివారం మహిళలకు నిత్యవసర సరుకులు, చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షులు, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ నవాబ్ ముజాహిద్ అలంఖాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. మైనారిటీ సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు. ప్రతి సంవత్సరం రంజాన్ పండుగ సందర్భంగా మైనారిటీ సోదరీమణులకు ఈ రంజాన్ కిట్లు అందించడం మాకు గొప్ప సంతోషాన్ని కలిగిస్తుందన్నారు.

రంజాన్ మాసం శాంతి సహనం సేవ భావాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. సమాజంలో సామరస్యం పెంపొందించడంలో ఇలాంటి సేవ కార్యక్రమాలు ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాలకు సమన్యాయం చేసే దిశగా కృషి చేస్తున్నాడని అన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు



నర్సాపూర్, మహానది, న్యూస్ మార్చి 14: నర్సాపూర్ పట్టణ కేంద్రంలో 10 పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగాయని నర్సాపూర్ మండల విద్యాధికారి తారా సింగ్ తెలిపారు. నర్సాపూర్ పట్టణ కేంద్రంలో ఆరు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా మండల వ్యాప్తంగా 1091 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా మొదటిరోజు 1087 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారు. మిగతా 4 విద్యార్థులు గైర్హాజరు అయినట్లు ఎంఈవో తెలిపారు.

# పుచ్చకాయల్లో కల్తీ.. ఎలా గుర్తించాలంటే..?



వేసవి వచ్చిందంటే అసలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే ఆలోచనలో పడిపోతారు. ఉష్ణోగ్రత వల్ల వాతావరణంలో మార్పులు వస్తుంటాయి. ఎండ తీవ్రత పెరిగే కొద్దీ శరీరం చల్లదనాన్ని కోరుకుంటుంది. చల్లగా ఉండే ప్రదేశంలో ఉండాలని,చల్లగా ఉండే పదర్థాలనే తినాలి అనిపిస్తుంది. అందులో ముఖ్యమైనది పుచ్చకాయ.

వేసవి వచ్చిందంటే పుచ్చకాయ వంటి పండ్లకు డిమాండ్ పెరుగుతుంది. ఈ డిమాండ్ వల్ల కల్తీ చేసే ప్రమాదం కూడా పెరుగుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని,ఆహార భద్రత విభాగం ప్రజలను పుచ్చకాయలు కొనేటప్పుడు జాగ్రత్త వహించాలని సూచనలు జారీ చేసింది.కృత్రిమ రంగులతో కలిపిన కుళ్ళిపోయిన పుచ్చకాయల విక్రయాన్ని అరికట్టేందుకు భాగంగా, ఇటీవల తిరుప్పూర్‌లోని విక్రయ కేంద్రాల్లో అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో అధికారులు 1,100 కిలోల లోపాలున్న పుచ్చకాయలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే, నాణ్యత లేని 60 కిలోల పుచ్చకాయలను అధికారుల బృందం స్వాధీనం చేసినట్లు కూడా తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని,ఈ సీజన్‌లో సరైన పుచ్చకాయలను కొనడానికి 10 చిట్కాలను ఇక్కడ పేర్కొన్నారు. పుచ్చకాయ ఎలా ఉంది అని తనిఖీ చేయడానికి ఒక సులభమైన మార్గం దాని ఆకారాన్ని చూడటం. ఎల్లప్పుడూ ఒకే ఆకారంలో సమానమైన రూపంలో ఉన్న దాన్ని ఎంచుకోండి. ఆకారం లేదా పరిమాణంలో అసమానతలు అసమాన పక్వత లేదా సరైన పెరుగుదల పరిస్థితులు లేకపోవడాన్ని సూచిస్తాయి. ఇది పండు రుచి ఆకృతిని ప్రభావితం చేయవచ్చు. పుచ్చకాయ బయట తొక్కను పరిశీలించి, దానికి శక్తివంతమైన రంగులు మృదువైన, గట్టి ఆకృతి ఉన్నాయో లేదో చూడాలని కూడా సూచించబడింది. పండిన పుచ్చకాయ సాధారణంగా లోతైన ఆకుపచ్చ రంగులో ముదురు గీతలు లేదా మచ్చలతో ఉంటుంది. లేత రంగులో ఉన్న మెత్తని మచ్చలు ఉన్న పుచ్చకాయలను నివారించండి, ఎందుకంటే ఇవి చెడిపోవడాన్ని సూచించవచ్చు. భారత ఆహార భద్రత, ప్రమాణాల అధికార సంస్థ ప్రకారం, పుచ్చకా యను రెండు భాగాలుగా కోసి, పత్తిని తీసుకుని కొంత సమయం పుచ్చకాయపై రుద్దాలి. పుచ్చకాయ ఎరుపు రంగు నిజమైనదైతే, పత్తి బంతి ఎర్రగా మారదు. ఇది పుచ్చకాయ నిజమైనదని, దాని రంగుతో ఎటువంటి జోక్యం జరగలేదని చూపిస్తుంది. అలాగే, కొంతమంది విక్రేతలు పుచ్చకాయను ఎర్రగా కనిపించేలా ఇంజెక్షన్ చేస్తారు. కాబట్టి పత్తితో రుద్దినప్పుడు దాని రంగు ఎర్రగా మారుతుంది. పత్తి ఎర్రగా మారడం అంటే పుచ్చకాయలో ఇంజెక్షన్లు లేదా రసాయనాలు ఉపయోగించబడ్డాయని సూచిస్తుంది. ఇది మన ఆరోగ్యానికి మంచిది కాదు. కాబట్టి అలాంటి పుచ్చకాయలను తీసుకోవడం మానుకోండి. పండిన పుచ్చకాయ దాని పరిమాణానికి బరువుగా అనిపించాలి. ఎందుకంటే ఇది అధిక నీటి సాంద్రత, రసవంతమైనదని సూచిస్తుంది. పుచ్చకాయను ఎత్తి,దాని బరువును ఇతర సమాన పరిమాణంలో ఉన్న కాయలతో పోల్చండి. బరువైన పుచ్చకాయలు సాధారణంగా ఎక్కువ రసవంతంగా మరియు రుచికరంగా ఉంటాయి. పుచ్చకాయ ఉపరితలంపై చిన్న గోధుమ రంగు మచ్చలు లేదా గీతలు కనిపిస్తాయి. ఈ మచ్చలు పండులో అధిక చక్కెర సాంద్రత ఉందని అది తీపిగా రుచికరంగా ఉంటుందని సూచిస్తాయి. ఉత్తమ రుచి అనుభవం కోసం గుర్తించదగిన షుగర్ స్పాట్స్ ఉన్న పుచ్చకాయలను చూడండి.

నిపుణుల ప్రకారం, పుచ్చకాయ దిగువ భాగాన్ని, అంటే అది పెరుగుతున్నప్పుడు నేలపై ఉంచి బెల్లీ ని కూడా పరిశీలించాలి. పూర్తిగా పండిన పుచ్చకాయకు క్రీమీ లేదా బంగారు-పసుపు రంగు ఫీల్డ్ స్పాట్ ఉంటుంది. ఇది అది తీగపై పూర్తిగా పండినట్లు సూచిస్తుంది. పుచ్చకాయ ముక్కపై తెల్ల కాగితం లేదా టిష్యూ పేపర్‌ను రుద్ది, రంగులు కాగితానికి అంటుకోకపోతే రసాయనాలు లేవని నిర్ధారించుకోండి. కొన్నిసార్లు పుచ్చకాయలను గోడౌన్‌లలో నేలపై బహిరంగంగా నిల్వ చేస్తారు. ఇక్కడ ఎలుకలు వాటిని కొరుకుతాయి. బాహ్య గుర్తులపై దృష్టి పెట్టి, సంక్రమణ ప్రమాదాన్ని నివారించడానికి జాగ్రత్త వహించాలని సూచిస్తున్నారు.


## వేసవికి.. వేప విరుగుడు

వేసవి ఉక్కపోతకు చెమట ఎక్కువ పడుతుంది. సాయంత్రానికి శరీరమంతా తడిసి ముద్దవుతుంది. కాటన్ బట్టలు వేసుకున్నా.. కంపు వాసన కొడతాయి. ఫలితంగా దురద, దానివెంటే దద్దుర్లు ఇబ్బంది పెడతాయి. ఇక ఏవైనా చర్మ సమస్యలు ఉంటే.. అవి మరింతగా విజృంభిస్తాయి. వీటినుంచి ఉపశమనం పొందడానికి వేలకు వేలు పోసి.. రకరకాల క్రీములు కొనాల్సిన పనిలేదు. అవి వాడినా.. సమస్య పూర్తిగా పరిష్కారం కాదు. సహజ సిద్ధంగా, వీధుల్లో దొరికే 'వేపాకు'తోనే వీటికి చెక్ పెట్టొచ్చు. వేసవి సమస్యలను నివారించవచ్చు. మార్కెట్లో దొరికే ఖరీదైన క్రీములు, లోషన్లు అందరికీ ఉపశమనం కలిగించలేవు. సహజసిద్ధమైన దివ్యౌషధంగా పేరున్న వేపాకులు.. వేసవిలో వచ్చే అనేక సమస్యలకు పరిష్కారం చూపుతాయి. రూపాయి ఖర్చులేకుండా.. పూర్తిగా నిర్మూలిస్తాయి.


**వేపనీటితో స్నానం..:** ఒక కుండలో రెండు లీటర్ల నీటిని తీసుకొని, అందులో 15 నుంచి 20 తాజా వేపాకులు వేయాలి. ఈ నీటిని 10 నుంచి 15 నిమిషాలపాటు మరిగించాలి. నీరు వెచ్చగా ఉన్నప్పుడే.. స్నానపు నీటిలో కలపాలి. ఆ నీటితో స్నానం చేయడం వల్ల.. అనేక ప్రయోజనాలు కలుగుతాయి. వేపాకులకు బ్యాక్టీరియా, ఫంగల్ ఇన్ఫెక్షన్లను నాశనంచేసే సామర్థ్యం ఉంటుంది. వేపాకులు యాంటి బ్యాక్టీరియల్, యాంటి ఫంగల్, యాంటి ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి దురద నుంచి ఉపశమనాన్ని కలిగించడంతోపాటు ఇన్ఫెక్షన్ల నుంచి చర్మాన్ని రక్షిస్తాయి. ప్రతిరోజూ వేపనీటితో స్నానం చేయడం వల్ల చెమట కారణంగా శరీరం నుంచి వచ్చే దుర్వాసన తగ్గుతుంది. దురదతోపాటు దద్దుర్ల బాధ తప్పుతుంది. శరీరంలో ఉత్పత్తి అయ్యే బ్యాక్టీరియా నశించిపోతుంది. చర్మం మృదువుగా, ఆరోగ్యంగా మారుతుంది.


**వేపతో పసుపు..:** చర్మ సమస్యలు కూడా ఉన్నట్టయితే.. వేసవిలో మరింత ఇబ్బంది పడాల్సి వస్తుంది. అలాంటివారు వేపాకులకు పసుపును కలిపితే మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. 8 నుంచి 10 వేపాకులను మెత్తగా గ్రైండ్ చేసి.. అందులో అర టీస్పూన్ పసుపు కలపండి. ఈ పేస్ట్‌ను దురద ఎక్కువగా ఉన్న ప్రాంతంలో అప్లయి చేయాలి. 20 నిమిషాలపాటు అలాగే ఆరనిచ్చి.. గోరువెచ్చని నీటితో కడిగేయాలి. పసుపులో యాంటి సెప్టిక్ లక్షణాలు ఉంటాయి. ఇవి వేపతో కలిసి.. చర్మపు చికాకును తగ్గిస్తాయి. దురద నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. ముఖ్యంగా తామర, సోరియాసిస్ లాంటి ఫంగల్ ఇన్ఫెక్షన్లతో బాధపడేవారికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.

# నడకే దివ్యౌషధం





జీవనశైలిలో మార్పులు, శారీరక శ్రమ తగ్గడం వల్ల.. హృద్రోగ బాధితులు పెరుగుతున్నారు. 30 ఏండ్లకే గుండె జబ్బులను స్వాగతిస్తున్నారు. ఇలాంటివారు సరైన జీవనశైలిని పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా, నడకను దినచర్యలో భాగం చేసుకుంటే.. హృదయం తేలికపడుతుందని అంటున్నారు. రోజూ కనీసం అరగంట వాకింగ్ చేస్తే.. ఆరోగ్యాన్ని నియంత్రణలో ఉంచుకోవచ్చని చెబుతున్నారు. గుండె జబ్బు వచ్చిందంటే.. వ్యాయామానికి దూరం అవుతుంటారు. కేవలం మందులు, ఆహారంలో జాగ్రత్తలతోనే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అనుకుంటారు. వ్యాయామం చేస్తే గుండెపై భారం పడుతుందనీ, ఇట్టే అలసిపోతామని అనుకుంటారు. కానీ, హృద్రోగులకు నడకకు మించిన వ్యాయామం లేదు. మందులు, ఆహారంతోపాటు రోజూ అరగంట నడక వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. మొదటి ఐదు నిమిషాలు చాలా నెమ్మదిగా నడవాలి. దీంతో వ్యాయాయానికి శరీరం సిద్ధమవుతుంది. నిదానంగా వేగాన్ని పెంచుకుంటూ పోవాలి. మళ్లీ వేగాన్ని నెమ్మదిగా తగ్గించుకుంటూ రావాలి. అలాకాకుండా ఒకేసారి నడక వేగాన్ని తగ్గిస్తే.. తలతిరగడం లాంటి సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంటుంది. ఎక్కువ వేగంతో తక్కువ దూరం నడవడం కన్నా.. తక్కువ వేగంతో ఎక్కువ దూరం నడిస్తే మంచి ఫలితం ఉంటుంది. కడుపు నిండా తిన్న తర్వాత వాకింగ్ చేయడం అంతమంచిది కాదు.నడక వల్ల గుండె వేగంతోపాటు శ్వాసరేటు క్రమబద్ధంగా పెరుగుతుంది. రక్తంలో ఆక్సిజన్ స్థాయిలూ పెరిగి.. గుండె, ఊపిరితిత్తులు బలోపేతం అవుతాయి. రోజూ అరగంట నడవడం వల్ల రక్తపోటు తగ్గడంతోపాటు, రక్తంలో గ్లూకోజ్ అదుపులో ఉంటుంది. కొలెస్ట్రాల్ తగ్గుతుంది. కండరాల సామర్థ్యం మెరుగవుతుంది.





# బాధ్యతల్లో బందీ!





కార్పొరేట్ సంస్థల విజయాల్లో మహిళా నాయకులు కీలకపాత్ర పోషిస్తున్నారు. అదే సమయంలో.. వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో మాత్రం వెనకబడి పోతున్నారు. నాయకత్వ బాధ్యతల్లో ఉన్న మహిళలు.. ఆ విధుల్లో బందీలుగా మారుతున్నారు. అనేక మానసిక, శారీరక ఆరోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు. ఈ విషయాలను పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. సంస్థల అభివృద్ధి కోసం కృషిచేస్తున్నవారి శ్రేయస్సును కార్పొరేట్ సంస్థలు గాలికి వదిలేస్తున్నాయని విమర్శిస్తున్నాయి. కార్పొరేట్ సంస్థలను విజయతీరాలకు చేర్చాలంటే ఎన్నో అడ్డంకులను అధిగమించాలి. మరెన్నో సవాళ్లను ఎదుర్కోవాలి. ఈక్రమంలో నాయకత్వ స్థానాల్లో కీలకంగా ఉన్న మహిళలు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారట. ఈ సమస్య కంటికి కనిపించకుండా.. చాపకింది నీరులా విస్తరిస్తున్నదట. ఫలితంగా, లేడీబాస్‌లు ఎక్కువగా బర్న్ అవుట్ అవుతున్నారు. ఈ సంక్షోభం.. భవిష్యత్తులో తీవ్రమైన దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉన్నదని మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం.. మహిళలు ద్విపాత్రాభినయం చేయడమేనని చెబుతున్నారు. నాయకత్వ స్థానాల్లో ఉన్న మహిళలు.. వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవడంతోపాటు ఊపిరి సలపని పనులతో సతమతం అవుతుంటారు. అదే సమయంలో ఇంటి బాధ్యతలను కూడా నిర్వహిస్తుంటారు. ఇక పురుషులతో పోలిస్తే.. మహిళా నాయకులపైనే అధిక అంచనాలు ఉంటున్నాయి. ఈ కారణం కూడా వారిపై ఒత్తిడిని పెంచుతున్నదని ప్రముఖ కన్సల్టింగ్ సంస్థలు నిర్వహించిన అధ్యయనాల్లో తేల్చాయి. ఉన్నత స్థానాల్లో ఉండే పురుషుల్లో 31శాతం మంది మెంటల్లీ బర్న్ అవుట్ అవుతుండగా.. మహిళల వాటా 43 శాతం ఉన్నదని వెల్లడిస్తున్నాయి. పెద్దస్థాయిలో పని ఒత్తిడిని ఎదుర్కొంటున్న మహిళల్లో హృద్రోగాలు వచ్చే అవకాశం 50% ఎక్కువగా ఉన్నదని తేలింది. ఆందోళన, నిరాశలో కూరుకుపోయే ప్రమాదం పురుషులతో పోలిస్తే.. 1.6 రెట్లు ఎక్కువట. అధిక ఒత్తిడితో పనిచేసే మహిళల్లో నిద్రలేమి, జీవక్రియలు మందగించడం, రోగ నిరోధక వ్యవస్థ పనితీరు కూడా తగ్గే అవకాశం ఎక్కువగా ఉంటుంది. బర్న్ అవుట్స్.. రక్తపోటు, మధుమేహం ప్రమాదాన్ని పెంచుతాయని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ కూడా హెచ్చరిస్తున్నది. అయితే.. మహిళా నాయకుల్లో ఈ వర్క్ ఓవర్‌లోడ్, బర్న్ అవుట్‌ను పరిష్కరించడం కేవలం వ్యక్తిగత బాధ్యత కాదనీ, నేరుగా ఎదుర్కోవాల్సిన సంస్థాగత సవాలు అని అంటున్నారు మానసిక నిపుణులు. కార్పొరేట్ కంపెనీలు తమ మహిళా నాయకుల ఆరోగ్యం, శ్రేయస్సును కాపాడటానికి విశ్వసనీయ వ్యూహాలను అభివృద్ధి చేయాలని సూచిస్తున్నారు. సౌకర్యవంతమైన పని వసతులు, మానసిక ఆరోగ్య వనరులు, నిర్మాణాత్మక మార్గదర్శక కార్యక్రమాలు నిర్వహించాలని చెబుతున్నారు. చివరగా.. వ్యాపారంలో విజయం సాధించాలంటే.. దానికి నాయకత్వం వహించేవారి ఆరో గ్యంపైనా శ్రద్ధ చూపాలి. అందులోనూ మహిళలపై మరింత ఎక్కువ ఫోకస్ పెట్టాలి. వారి ఆరోగ్యం, మానసిక శ్రేయస్సుకు ప్రాధాన్యతనిచ్చే సంస్థలు.. అగ్రశ్రేణి ప్రతిభను నిలుపుకోవడంతోపాటు మరింత స్థిరమైన అభివృద్ధిని సాధిస్తాయని నిపుణులు చెప్పుకొస్తున్నారు.

# ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా..?

## అయితే ప్రోటీన్ల లోపం ఉందేమో చెక్ చేసుకోండి..!

మన శరీరానికి స్థూల పోషకాలు, సూక్ష్మ పోషకాలు రెండూ అవసరం అన్న విషయం విదితమే. ఈ క్రమంలోనే ప్రోటీన్లు స్థూల పోషకాల కిందకు వస్తాయి. అంటే ప్రోటీన్లను మనం నిత్యం ఎక్కువ మొత్తంలో తీసుకోవాలన్నమాట. ప్రోటీన్లు మన శరరీంలో అనేక విధులను నిర్వహిస్తాయి. ప్రోటీన్ల వల్ల జీవక్రియలు సరిగ్గా నిర్వహించబడతాయి. అలాగే కండరాలు అభివృద్ధి చెందుతాయి. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. అయితే కొందరు నిత్యం కార్బొహైడ్రేట్లు లేదా కొవ్వులను అధికంగా తింటుంటారు. ప్రోటీన్లను సరిగ్గా తీసుకోరు. దీంతో ప్రోటీన్ల లోపం ఏర్పడుతుంది. ఇది వస్తే ప్రమాదంలో పడినట్లే అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కనుక ప్రోటీన్ల లోపం ఏర్పడకుండా చూసుకోవాలి. అయితే మన శరీరానికి ప్రోటీన్లు సరిగ్గా లభించకపోతే అప్పుడు మన శరీరం కొన్ని సంకేతాలను తెలియజేస్తుంది. అవేమిటంటే..

**జుట్టు ఆరోగ్యం..:** ప్రోటీన్లను సరిగ్గా తీసుకోకపోతే మన శరీరంలోని కండరాలకు శక్తి సరిగ్గా లభించదు. దీంతో కండరాలు బలహీనంగా మారి నొప్పి వస్తాయి. రోజూ మీరు చేసే చిన్న చిన్న పనులను కూడా చేయలేకపోతుంటారు. కండరాలను టచ్ చేస్తే చాలు తీవ్రమైన నొప్పి ఉంటుంది. ఈ లక్షణాలు కనిపిస్తుంటే ప్రోటీన్ల లోపం వచ్చిందని అర్థం చేసుకోవాలి. అలాగే ప్రోటీన్ల లోపం జుట్టు ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపిస్తుంది. ప్రోటీన్ల లోపం ఉంటే జుట్టుకు పోషణ లభించదు. దీంతో జుట్టు పలుచగా మారుతుంది. బలహీనమవుతుంది. జుట్టు నిర్జీవంగా కనిపిస్తుంది. జుట్టు కుదుళ్లు కూడా బలహీనంగా మారి జుట్టు రాలుతుంది. ఈ లక్షణాలు కనిపిస్తున్నా కూడా ప్రోటీన్ల లోపం ఉందని అర్థం చేసుకోవాలి.

**రోగ నిరోధక వ్యవస్థ..:** మన శరీర రోగ నిరోధక వ్యవస్థ సాఫీగా పనిచేయాలంటే అందుకు ప్రోటీన్లు అవసరం అవుతాయి. అయితే ప్రోటీన్ల లోపం ఉంటే దాని ప్రభావం రోగ నిరోధక వ్యవస్థపై కూడా పడుతుంది. దీంతో ఇమ్యూనిటీ తగ్గిపోతుంది. ఫలితంగా తరచూ దగ్గు, జలుబు, ఫ్లూ బారిన పడుతుంటారు. లేదా ఈ వ్యాధులు వస్తే ఒక పట్టాన తగ్గవు. నెలల తరబడి అలాగే ఉంటాయి. ఈ లక్షణాలు కూడా ప్రోటీన్ లోపాన్ని తెలియజేస్తాయి. అలాగే ప్రోటీన్ల లోపం ఉంటే శరీరానికి శక్తి సరిగ్గా లభించక తీవ్రమైన అలసట, నీరసం ఉంటాయి. చిన్న పని చేసినా కూడా విపరీతంగా అలసిపోతారు. మెట్లు ఎక్కలేకపోతుంటారు. ఆయాసం వస్తుంది. శరీరంలో శక్తి స్థాయిలు తగ్గినట్లు అనిపిస్తుంది. బలహీనంగా మారిపోతారు. ఇవన్నీ ప్రోటీన్ల లోపం ఉందని చెప్పే లక్షణాలే.

**నొప్పులు, వాపులు..:** ప్రోటీన్ల లోపం ఉంటే ఉన్నట్లుండి సడెన్ గా బరువు పెరగడమో లేదా తగ్గడమో జరుగుతుంది. అధిక బరువు ఉన్నవారు బరువును తగ్గించుకోలేకపోతుంటారు. అలాగే పాదాలు, అర చేతులతోపాటు శరీరంలోని ఇతర భాగాల్లోనూ వాపులు కనిపిస్తాయి. ఆ ప్రాంతంలో నొక్కితే సొట్టపడి చర్మం లోపలికి పోతుంది. ఆయా భాగాల్లో విపరీతమైన నొప్పి ఉంటుంది. నొప్పిని భరించలేకపోతుంటారు. ప్రోటీన్ల లోపం కారణంగా శరీరంలో ద్రవాల అసమతుల్యత ఏర్పడి అలా జరుగుతుంది. కనుక ఈ లక్షణాలను కూడా ప్రోటీన్ల లోపంగానే భావించాలి. ప్రోటీన్ల లోపం ఉంటే గోర్లకు సరిగ్గా పోషకాలు లభించవు. దీంతో గోర్లు బలహీనం గా మారి విరిగిపోతుంటాయి. గోర్లు పలుచగా మారిపోతాయి. అలాగే కొందరి గోర్లు రంగు కూడా మారుతాయి. ఇలా పలు లక్షణాలను బట్టి ప్రోటీన్ల లోపం వచ్చిందని అర్థం చేసుకోవచ్చు. డాక్టర్ వద్దకు వెళితే సరైన చికిత్స అందిస్తారు. ప్రోటీన్ల లోపం పోవాలంటే ప్రోటీన్లు ఉండే ఆహారాలను రోజూ తినాల్సి ఉంటుంది.

# తెలంగాణకు నాలుగు కొత్త కేంద్రీయ విద్యాలయాలు

హైదరాబాద్: దేశవ్యాప్తంగా కొత్తగా 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఇందులో తెలంగాణకు నాలుగు (4) కొత్త కేంద్రీయ విద్యాలయాలు మంజూరయ్యాయి. ఈ కొత్త పాఠశాలలు భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జగిత్యాల (చెల్గల్), వనపర్తి (నాగవరం) జిల్లాల్లో ఏర్పాటు కానున్నాయి. ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన కేంద్ర విద్యా ప్రమాణాలు అందుబాటులోకి రానున్నాయి.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం దేశవ్యాప్తంగా పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలలో అత్యంత ముఖ్యమైనది.. దేశవ్యాప్తంగా కొత్తగా 57 కేంద్రీయ విద్యాల యాల ఏర్పాటుకు ఆమోదం తెలపడం. ఈ ప్రతిపాదనలో భాగంగా.. తెలంగాణ రాష్ట్రానికి నాలుగు (4) కొత్త కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేస్తూ కేంద్రం అదనపు చేయూతను అందించింది.ఈ వివరాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. తెలంగాణలో ఇప్పటికే ఉన్న 35 కేంద్రీయ విద్యాలయాలకు ఈ నాలుగు కొత్త పాఠశాలలు తోడవడంతో, రాష్ట్రం లో మొత్తం కేంద్రీయ విద్యాలయాల సంఖ్య 39కి చేరుకుంది. ఈ కొత్త విద్యాలయాలు ముఖ్యంగా వెనుకబడిన, మారుమూల ప్రాంతాల విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. కొత్త కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు కానున్న ప్రాంతాలు, వాటి ప్రయోజనాలు ఇలా ఉన్నాయి. అందులో ఒకటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం పరిధిలో ఉంది. ఇక్కడ కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక విద్యార్థులకు, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల వారికి మెరుగైన ప్రాథమిక, సెకండరీ స్థాయి విద్య అందుబాటులోకి వస్తుంది.మరొక కేంద్రం ములుగు జిల్లా పరిధలో ఏర్పాటు. ఇది గిరిజన ప్రాంతం కావడంతో.. ఇక్కడి విద్యార్థులకు కేంద్ర విద్యా ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన విద్య లభిస్తుంది.




# ఇండిగో వ్యవహారం వెనుక కుట్ర?

న్యూఢిల్లీ: ఇండిగో సంస్థకు సంబంధించిన విమానాలు అర్థంతరంగా ఆగిపోవడం మనదేశంలో తీవ్ర కలవరాన్ని కలిగించాయి.. వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు విమానాశ్రయాలకు పరిమితమయ్యారు. ఉన్నట్టుండి విమానాలు ఆగిపోవడంతో ప్రయాణికులు నరకం చేశారు.. వాస్తవానికి విమానాలు ఆగిపోవడం మన దేశ చరిత్రలో ఇదే తొలిసారి.. ప్రకృతి విపత్తులు చోటు చేసుకున్నప్పుడు.. ఇతర సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు విమానాలను నిలిపివేస్తారు. కానీ ఎటువంటి కారణాలు లేకుండానే ఇండిగో సంస్థ విమానాలు ఆపివేయడం దేశవ్యాప్తంగా ఇబ్బందికరమైన వాతావరణాన్ని కలిగించింది.విమానాలు ఆగిపోవడం వెనక టర్కీ దేశం పాత్ర అనుమానాస్పదంగా కనిపిస్తోందని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇండిగో సంస్థకు టర్కీస్ ఎయిర్ లైన్స్ తో విస్తృతమైన కోడ్ షేర్ బాండింగ్ ఉంది. టర్కీస్ ఎయిర్లైన్స్ ను నేరుగా టర్కీ ప్రభుత్వమే నియంత్రిస్తోంది.కొన్ని సంవత్సరాలుగా భారత్, టర్కీ మధ్య అంత గొప్పగా సంబంధాలు లేవు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్ కు టర్కీ బహిరంగ మద్దతు పలికింది. దీంతో భారతీయ కంపెనీలు టర్కీని బహిష్కరించాయి.. అంతేకాదు టర్కీ అధ్యక్షుడి కుమార్తెకు ప్రయోజనం కలిగించే సెలెబి ఎయిర్పోర్ట్ సర్వీసెస్ కాంట్రాక్టు ను భారత రద్దు చేసింది. అహ్మదాబాదులో ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి గురికావడానికి ముందు మనదేశంలో టర్కీ దేశానికి చెందిన విమానాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.అహ్మదాబాద్ ప్రమాదం తర్వాత ప్రజలు సహజంగానే ఎయిర్ ఇండియా వైపు దృష్టిస్తారించారు. ఈ కుట్ర అనేక రకాలుగా మలుపులు తిరిగింది.. పుతిన్ మనదేశంలో పర్యటిస్తున్నప్పుడే పశ్చిమ దేశాలు సరికొత్త వ్యూహాలు అవలంబించాయి.. అయితే ఈ వ్యవహారం వెనుక టర్కీ మాత్రమే కాకుండా, ఇంకా చాలా దేశాలు ఉన్నాయని తెలుస్తోంది. 2020లో ట్రంప్ భారత్లో పర్యటిస్తున్నప్పుడు సిఏఏ వ్యతిరేక నిరసనలు ఎలా అయితే వ్యక్తమయ్యాయో.. పుతిన్ భారతలో పర్యటిస్తున్నప్పుడు కూడా పశ్చిమ దేశాలు అదే విధంగా అసౌకర్యానికి గురయ్యాయి.ప్రస్తుతం మన దేశంలో పెళ్లిళ్లు, ఇతర వేడుకలు విస్తృతంగా జరుగుతూ ఉంటాయి. ఈ మార్కెట్ మొత్తాన్ని స్తంభింప చేయడానికి ఈ విధమైన కుట్రలకు పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయి. ఈ సంక్షోభానికి ఇండిగో సంస్థలో ఉన్న అంతర్గత బలహీనతలు కూడా ఒక కారణమని తెలుస్తోంది. పౌర విమానయాన శాఖ పైలెట్ ల విశ్రాంతి సమయాన్ని పెంచింది.. ఈ నిబంధనలను 2024 జనవరిలో విడుదల చేసింది. అయితే వీటిని ఇండిగో సంస్థ మాత్రం పాటించలేదు..

సొంత పైలెట్ అకాడమీ ఉన్నప్పటికీ సకాలంలో పైలెట్లను ఇండిగో సంస్థ నియమించుకోలేదు. ఇండిగో సంస్థలో గంగువాల్ కుటుంబం తమ వాటాలను నిరంతరం విక్రయించుకునే పనిలో పడింది. అందులో వాటాలను పశ్చిమ దేశాలకు చెందిన బ్యాంకులు కొనుగోలు చేశాయి. అందువల్లే ఇటీవల విమానాలను తెలివిగా నిలిపివేశాయి.ప్రభుత్వం పైలెట్ల విశ్రాంతి సమయాన్ని.. రాత్రి కాలంలో ఆపరేషన్ల నియమాలను అత్యంత కఠిన తరం చేసింది. దీంతో రోజుకు 2300 విమానాలను నడిపే ఇండిగో సంస్థ మీద విపరీతమైన ఒత్తిడి పడింది. పైలెట్లు విమానాలు నడపడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ.. కంపెనీ కావాలనే విమానాలను నిలిపివేసిందని తెలుస్తోంది. పలువురు పైలెట్లు విజిల్ బ్లోయర్లుగా ముందుకు వచ్చి ఈ నిజాలను వెల్లడించారు.

# యాసభాషల వ్యాకరణం..!

ప్రామాణిక వైయాకరణుల గ్రంథాలు, భాష్యకారుల రచనలు చదువుతున్న కొద్దీ ఆనాటి పండితుల్లో సైతం ఏవో తెలియని గడబిడలుండేవని తెలుస్తుంది. వారి భ్రమల వల్లో, ఇతర కారణాల వల్లో వారి రచనల్లో కొన్ని తారుమారులు, ఆక్షేపణలు దొర్లాయని కూడా అర్థమౌతోంది. నేడు కూడా మనలో కొందరు వ్యాస రచయితలు అదే రీతిగా భ్రమలు, ప్రలోభాలకు గురవుతూ నిజమైన వైయాకర ణులకు అన్యాయం చేస్తున్నారా? గత చరిత్ర నుంచి గుణపాఠం నేర్చుకున్నదేనా? అన్న భావనలు కలుగుతున్నాయి. కాలం మారింది. టెక్నాలజీ పెరిగింది. అయినా ఆ దుష్ప్ర'భావ'జాలాలు వదలకపోవ డం, విశాల దృక్పథం కొరవడటం బాధాకరమే! గ్రాంథిక భాషకు వ్యాకరణ రచన 'ఆంధ్ర శబ్ద చింతామణి'తో మొదలై డాక్టర్ వడ్లమూడి గోపాల కృష్ణయ్య(వ.గో.కృ)తో ఆగిపోయింది. చాలామంది బహుజనపల్లి వారే గ్రాంథిక భాష వ్యాకరణ రచనలో చివరి వారనుకుంటారు కానీ, డాక్టర్ వ.గో.కృ. పరిష్కరించిన సమూల శ్రీమదాంధ్ర ఋగ్వేద సంహిత (తి.తి.దే) సంపుటాలు చదివితే కొత్త ఛందస్సులో అనువాద పద్యాలు దర్శనమిస్తాయి. అంటే డాక్టర్ వ.గో.కృ. కూడా చివరగా గ్రాంథిక భాషకై కొద్దో గొప్పోవ్యాకరణాన్ని జోడించినట్లే కదా! వ్యావహారిక భాషను ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు దాదాపు రెండున్నర శతాబ్దాల క్రితం ఇద్దరుపెద్ద ఉద్యమమే చేసి 'వ్యావహారిక భాషకు వ్యాకరణం రచిస్తామని ఘంటాపథంగా శపథం చేశారు. ఆ తర్వాత వారు రాయలేక కన్ను మూశారు. 'వ్యావహారిక భాషా వ్యాకరణం' అనేశీర్షికనే అందిపుచ్చుకొని 1956లో వ్మాయ మహాధ్య క్ష డాక్టర్ వడ్లమూడి గోపాల కృష్ణయ్య తన 29వ యేటే 1474 సూత్రాలతో అమోఘమైన (యాసభాషల) వ్యాకరణం రచిం చి, 1958లో ప్రథమ ముద్రణగా వెలువరించారు. ఈ ఉద్గ్రంథం అ ప్పటి ప్రసిద్ధ కవి పండితుల, ఆచార్యుల ప్రశంసలందుకొని, ప్రామాణికతకు సూచికగా నిలిచింది. 1990 సంవత్సరం తర్వాత మార్కెట్లో ఈ వ్యాకరణ గ్రంథం అందుబాటులో లేనందున, సినిమా మీడియా ప్రభావం వల్ల ఆ గ్రంథ ప్రాచుర్యం తగ్గింది. ఫలితంగా ఇప్పుడు సూత్రాల రూపేణా ఉన్న వ్యాకరణమే అసలైందని పదే పదే చెప్పాల్సిన దుస్థితి ఏర్పడింది. పైగా కొందరు అసలు వ్యావహారిక 'భాషా వ్యాకరణ'మే లేదని బుకాయింపు రచనలు చేయనారంభిం చారు. ఇలాంటి బ్లాక్మెయిల్ రచనలు మన తెలుగు సాహిత్యంలో గతంలో కూడా జరిగాయంటే నమ్మశక్యం కాదు. సాక్షాత్తూ 'ఆంధ్ర శబ్ద చింతామణి' గ్రంథమే సుమారు 600 ఏండ్లు అజ్ఞాతంలో ఉంది. 'అథర్వణ కారికలు' కూడా సుమారు 300 ఏండ్లు అజ్ఞాతంలోనే ఉంది. ఈ రెండు విషయాలనూ అహోబిలుడనే పండితుడు తన పద్యాల్లో తెలిసో తెలీకో పొందుపరిచాడు. ఇతని నిజనామం 'గాలి ఓబులయ్య'. ఈ పేరు గంభీరంగా లేదనో ఏమో.. ఆ పేరును సంస్కృతీకరించి 'ప్రభంజనం–అహోబిలపతి'గా తన గ్రంథాలలో రాసుకొన్నాడనివిదితమవుతోంది. కాగా ఈఅహోబిలుడే–కేతన మహాకవి రచించిన 'ఆంధ్రాభాషాభూషణం' అనే వ్యాకరణ గ్రంథా న్ని చదివి బాగా ఆక్షేపించాడు. చింతామణి వ్యాకరణ గ్రంథం ఉన్నదని తెలిసీ దాన్ననుసరించాక కేతన తనదైన శైలిలో కొత్త వ్యాకరణ రచన చేశాడన్న భ్రమతోనే అహోబిలుడు ఆక్షేపిస్తూ కొన్ని రచనలు చేశాడు. అంతేకాక మరికొందరు సమకాలి కులుసైతం కేతనను బాగా ఆక్షేపించారని చరిత్ర చెప్తున్నది. పోక డలు నేడు కూడా వ్యాకరణాల విషయంలో పునరావృతమవుతుండ టం తీవ్ర విచారకరం. 1958లో ప్రథమ ముద్రణగా వెలువడిన 'వ్యావహారిక భాషా వ్యాకరణం' గ్రంథాన్నే స్వల్ప మార్పులతో ద్వితీయ ముద్రణగా తేవడం మన తెలంగాణ, ఆంధ్రా రాష్ట్రాలకు గర్వకారణం.

# అభివృద్ధి వైపు మావోయిస్టు ప్రాంతాలు



రాయ్ పూర్: రాజ్యాంగపై, ప్రభుత్వాలపై విశ్వాసం లేక.. దశాబ్దాలుగా నక్సలైట్లు, మావోయిస్టుల పేరుతో ప్రత్యామ్నాయ ఉద్యమాలు నడిపారు. అయితే మొదట్లో ఉద్యమ సిద్ధాంతాలు బాగానే ఉన్నాయి. ప్రజలు మద్దతు ఇచ్చారు. కానీ క్రమంగా ఉద్యమ సిద్ధాంతం దారితప్పింది. దీంతో ప్రజలు దూరమవుతు వచ్చారు. ప్రస్తుతం సంఘ విద్రోహ శక్తులుగా మారారు. దీంతో కేంద్రం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల ఏరివేత చేపట్టింది. చాలా మంది ఎన్కౌంటర్లో హతమవ్వగా, వందల మంది లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు. దీంతో మావోయిస్టుల కారణంగా అభివృద్ధికి దూరంగా ఉన్న గ్రామాల్లో అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. తెలంగాణ, ఛత్తీస్గఢ్ సరిహద్దు గ్రామం కొండపల్లి మావోయిస్టు ప్రభావిత గ్రామం. సవంత్సరాలుగా అక్కడ అభివృద్ధి జాడలేదు. ప్రాథమిక వసతులు కూడా లేకుండా ప్రజలు జీవనం సాగిస్తున్నారు. సమస్యలతో సహవాసం చేస్తున్నారు. మావోయిస్టుల అంతంతో ఇప్పుడు ఆ గ్రామంలో అభివృద్ధి ఆశలు చిగురించాయి. చెక్కించిన మావోయిస్టుల కారణంగా అనేక సంవత్సర్లుగా పెడుతూ ఉన్న ఆటంకాలు తొలగిపోయాయి. ప్రాథమిక వసతులు లేకుండా వింత పరిస్థితుల్లో జీవిస్తున్న ప్రజలకు కొత్త ఆశ కలిగింది.కొండపల్లి గ్రామానికి మొబైల్ టవర్ ఏర్పాటు కావడంతో గ్రామస్తులు సంబరాలు మొదలయ్యాయి. పలువురు దూర ప్రాంత బంధువులతో సంభాషణ జరపడం ప్రారంభించారు, సాంకేతిక పరిజ్ఞానం స్ఫూర్తిగా మారింది. గ్రామానికి రహదారులు, పాఠశాలలు, వైద్య సదుపాయాలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాన్ని కొత్త దిశగా నడిపిస్తున్నాయి.తొలి మూడు అగ్రిమెంట్ల ఆధారంగా, ఛత్తీస్గఢ్ ప్రభుత్వం నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో చేపడుతున్న ప్రత్యేక పథకాల ద్వారా కొండపల్లి వంటి గ్రామాలకు సాంకేతిక మరియు మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధికి దారి తీస్తోంది. దీంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మూడు అగ్రిమెంట్లతో తమ భవిష్యత్ మారుతుందని సంబురాలు చేసుకుంటున్నారు. ఛత్తీస్గఢ్ ప్రభుత్వం నియాద్ నెల్లార్ వంటి అంటే నా గ్రామము.. నా అభివృద్ధి అనే పథకంలో భాగంగా నక్సల్ ప్రభావిత గ్రామాల్లో కొండపల్లికి మొబైల్ తీసుకువచ్చారు.

# కౌలు రైతులకు ఎపి ప్రభుత్వం శుభవార్త

## లక్ష వరకు రుణం మంజూరు చేయడానికి నిర్ణయం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కౌలు రైతులకుశుభవార్త చెప్పింది. సాగు పెట్టుబడి కోసం రూ. లక్ష వరకు రుణాలు ఇవ్వాలని నిర్ణయించింది. పీఏసీఎస్ల ద్వారా ఈ రుణాలు మంజూరు చేయనున్నారు. కౌలు రైతులను మరింత ప్రోత్సహించే ప్రణాళికలో భాగంగా అర్హులైన కౌలు రైతులకు రూ.లక్ష వరకు రుణాలు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేస్తోంది. వ్యవసాయ సహకార పరపతి సంఘాల నుంచి రుణాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే ప్రస్తుతం అధికారులు రాష్ట్రవ్యాప్తంగా కౌలు రైతుల వివరాలు సేకరించే పక్రియను వేగవంతం చేశారు. ఈ వివరాల సేకరణ పూర్తయిన వెంటనే అర్హులైన లబ్దిదారులకు రుణాలు మంజూరు చేసే అవకాశం ఉంది. రుణాలు విత్తనాలు, ఎరువులు, కూలీ ఖర్చుల వంటి ముఖ్యమైన వ్యవసాయ అవసరాలకు ఉపయోగపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.ఈ రుణ ప్రయోజనం పొందేందుకు లబ్దిదారులు సంబంధిత అధికారుల నుంచి జారీ చేయబడిన కౌలు పత్రాలు కలిగి ఉండాలి. కొందరు కౌలు రైతులు సహకార సంఘం పరిధిలో నివాసం ఉంటూ ఆ సంఘంలో సభ్యత్వం కలిగి ఉండాలి. ఈ రుణానికి దరఖాస్తు చేసే రైతు కౌలు పత్రంలో చూపించిన సాగు భూమి ఎకరాకు తగ్గకుండా ఉండాలి. అసైన్డ్ భూములు సాగు చేస్తున్న కౌలు పత్రాలు ఉన్నవారు మాత్రం ఈ రుణాలకు అర్హులు కాదు. సొంత ఇల్లు ఉన్నవారికి లోన్ మంజూరు చేయడంలో అధిక ప్రాధాన్యత ఇస్తారు.

# గ్రేటర్ లోపునర్విభజన లొల్లి..!

హైదరాబాద్, : సినిమాలో ఏదో మ్యాప్ ముందు పెట్టుకుని ముక్కలు ముక్కలు చేసి పంచుకున్న సీన్ గుర్తుస్తోంది గ్రేటర్లోని వార్డుల విభజన చూస్తే. ఓ ప్రాతిపదిక అంటూ లేకుండా గ్రేటర్ మ్యాప్ ముందు పెట్టుకుని గీతలు గీస్తూ వార్డుల విభజన చేశారంటూ ఆరోప ణలు వస్తున్నాయి.గ్రేటర్ ని ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో పాలన మొత్తం బల్దియా ఆధ్వర్యం లోకి వచ్చింది.వార్డుల పునర్విభజన చేసిన అధికారులు 150 నుంచి 300 వార్డులకు పెంచారు. ఈనెల 9వ తేదీ నుంచి అధికారికంగా ఏడు రోజులపాటు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తున్నారు. అయితే వార్డుల విభజన మ్యాపులు..జనాభా లెక్కలు ఏవీ పరిగణనలోకి తీసుకోకుండా తోచినట్లు విభజన చేశారంటూ విమర్శలు వస్తున్నాయి. ఓల్డ్ సిటీలో ఎంఐఎంకు అనుకూలంగా వార్డులను విభజించారంటూ బీజేపీ ఆరోపిస్తోంది.గ్రేటర్లో 20 మున్సిపాలిటీలు..ఏడు కార్పొరేషన్ల విలీనం తర్వాత.గ్రేటర్ ని మూడు విభాగాలు డివైడ్ చేస్తారని టాక్ నడిచింది. కానీ అందరి అంచనాలకు విరుద్దంగా.. హైదరాబాద్ లో 150 వార్డులను 3వందలకు పెంచింది సర్కార్. అయితే వార్డుల విభజనపై రాజకీయ పార్టీలు గుర్రుగా ఉన్నాయి. వార్డుల విభజనపై ఎంఐఎం శాసనసభ్యులు, కార్పొరేటర్లు అక్బరుద్దీన్ ఓవైసీ ఆధ్వర్యంలో కమిషనర్తో భేటీ అయ్యారు. తమ ప్రాంతాల్లోని పలు వార్డుల విభజనపై వారు కమిషనర్కు లిఖితపూర్వక ఫిర్యాదులు చేశారు.వార్డ్ హద్దులు క్లియర్గా లేవనేది రాజకీయ పక్షాల వాదన. ప్రధానంగా సెంట్రల్ సిటీలో వార్డుల సంఖ్య కొంత పెరిగింది. ఇక విలీన కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను ఒకటి రెండు వార్డులుగా మాత్రమే విభజించారు. అయితే ఇందులో జనాభాను ప్రాతిపదికగా తీసుకొని వార్డుల విభజన చేశామని అధికారులు చెబుతున్నప్పటికీ ఆ అంశంలో క్లారిటీ లేదట. మరోవైపు నాచురల్బౌండరీస్ అనుసరించి వార్డును విభజించామని అధికారులు చెబుతున్నారు. వాటి విషయం లోనూ లోకల్ లీడర్లకు క్లారిటీ రావడం లేదు. తమ డివిజన్లో తమకే తెలియని నేచురల్ బౌండరీస్ను అధికారులు గుర్తించి పేర్కొ నడంతో నోరువెళ్లబెట్టడం కార్పొరేటర్ల వంతు అవుతోందివార్డుల విభజన వైశాల్యాన్ని బట్టి చేశారా జనాభాను బట్టి చేశారా అన్నదానిపై క్లారిటీ లేదు. ఈ విషయంలో డిప్యూటీ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులకు కూడా క్లారిటీ లేకపోవడంతో..వారు కార్పొరేటర్లు, పొలిటికల్ లీడర్లు అడిగే ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వలేకపోతు న్నారట. అటు కొత్తగా వచ్చిన కమిషనర్ కూడా క్లారిటీ ఇవ్వలేక ఎవరికీ అందుబాటులోకి రావడం లేదంటున్నారు పలువురు కార్పొరేట ర్లు.ఏ వార్డులో ఎంత జనాభా ఉన్నారు..? ఏ వార్డు వైశాల్యం ఎంత.? అనేది చెప్పేవారే లేరట. పైగా వార్డ్ బౌండరీలను ఈజీగా గుర్తించేలా మ్యాపులను కూడా విడుదల చేయలేదు. దాంతో డీలిమిటేషన్పై గందరగోళ పరిస్థితి కొనసాగుతోంది. వార్డుల బౌండరీల విషయంలో రెండు మూడుసార్లు మార్పులు చేర్పులు జరిగినట్లు టాక్. కొందరు రాజకీయ నేతల ఒత్తిడితోనే వార్డుల హద్దులను మార్చినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇక పాత గ్రేటర్ పరిధిని..విలీన మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలోకి రాకుండా..బల్దియా అధికారులు జాగ్రత్త పడ్డట్లు కనిపిస్తుంది. ఉప్పల్ సర్కిల్ పరిధిలోని డివిజన్లను అదే ప్రాంతంలో పునర్విభజన చేశారు. పక్కనే ఉన్న బోడుప్పల్, ఫీర్జాదిగూడ కార్పొరేషన్ల పరిధిలో గతంలో 58 వార్డులు ఉన్నాయి. కానీ ఇప్పుడు ఫిర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో రెండు వార్డులు..బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో రెండు వార్డులను మాత్రమే ఏర్పాటు చేశారు. అంటే అప్పటికే ఉన్న లోకల్ బాడీల పరిధిలో మాత్రమే ఈ విభజన జరిగింది తప్ప అన్నింటిని ఒక్క దగ్గరకి చేర్చి విభజించలేదన్న వాదన వినిపిస్తోంది. మరోవైపు ఇప్పటికే ఉన్న ఆరు జోన్ల పరిధిలో ఉన్న వార్డుల సంఖ్య ఎంత పెరిగింది..ఏయే వార్డు రెండు వార్డులుగా విభజన అయిందన్న అంశాలపై క్లారిటీ లేదు. ఏ వార్డులో ఎంత జనాభా ఉంది అన్న అంశంలో స్పష్టత లేకపోవడంతో బీజేపీ డీలిమిటేషన్ను తప్పుబడుతుంది. వార్డుల విభజన మ్యాపులు లేకపోవడంతో తమ అభ్యంతరాలను సూచనలను చెప్పేందుకు ఆస్కారం లేకుండా పోతుందనేది రాజకీయ పార్టీల వాదన. అయితే పొలిటికల్ ప్రెజర్ వల్లే అధికారులు వార్డుల మ్యాప్లు, బార్డర్లలో విషయంలో ఇష్టారీతిన నిర్ణయాలు తీసుకున్నారనే ప్రచారం జరుగుతోంది. డీలిమిటేషన్ గందరగోళానికి ప్రభుత్వం ఎలా ఫుల్ స్టాప్ పెడుతుందో చూడాలి మరి.

# ఆ రెండు జైళ్లు వీఐపీలు


నెల్లూరు, : ఆంధ్రప్రదేశ్లో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్న నేపథ్యంలో, రాష్ట్రం లోని రెండు ప్రధాన కారాగారాలు విజయవాడ జిల్లా జైలు ,నెల్లూరు సెంట్రల్ జైలు?అనూహ్యంగా ఎక్కువ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వివిధ చట్టవిరుద్ధ చర్యలకు సంబంధించిన కేసులు పెరగడం, వాటిలో రాజకీయ నాయకులు, ప్రభావశీల వ్యక్తులు రిమాండ్కు వెళ్లడం వల్ల ఈ జైళ్లు వార్తల్లో నిలుస్తున్నాయి. ఒకప్పటి వరకు సాధారణ నేరస్తులే ఎక్కువగా ఉండే ఈ జైళ్లలో ఇప్పుడు వీఐపీలు, రాజకీయ నాయకుల రాకపోకలు పెరగడంతో వాతావరణం పూర్తిగా మారిపోయింది. ఇటీవలి కాలంలో నెల్లూరు జైలులో మళ్లీ హల్చల్ మొదలైంది. మాచర్లకు చెందిన మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు సహా పలువురు రిమాండ్ ఖైదీలుగా అక్కడికి చేరుకోవడం చర్చనీయాంశమైంది. అంతకు ముందు నెల్లూరు సెంట్రల్ జైలు పెద్ద కేసుల కోసం ఎక్కువగా వినియోగించబడేది కాదు. విశాఖపట్నం రాజమండ్రి, కడప జైళ్లలోనే ముఖ్యనిందితులను ఉంచేవారు. కానీ తాజాగా నెల్లూరు, విజయవాడ జైళ్లపైనే అధిక భారం పడుతోంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా దుమారం రేపిన కేసులు?తిరుమల లడ్డూ కల్తీ, ములకలచెరువు నకిలీ మద్యం, లిక్కర్ స్కాం, నెల్లూరులో మహిళా డాన్లపై నమోదు చేసిన కేసులు?అన్నీ ఏదో ఒక విధంగా ఈ రెండు జైళ్లకే చేరుతున్నాయి. ప్రధాన మీడియాతోపాటు సోషల్ మీడియాలో కూడా ఈ కేసులు రోజూ హాట్ టాపిక్ కావడంతో జైళ్ల చుట్టూ రద్దీ పెరుగుతోంది. ప్రతిరోజూ నిందితుల రాకపోకలు, విచారణలకు పంపడాలు, కొత్త ఆరోపణలతో రిమాండ్కు వచ్చే వారు? ఇలా జైల్లో జరిగిన ప్రతి చిన్న కదలిక కూడా వార్తగా మారుతోంది.నెల్లూరు సెంట్రల్ జైలులో ఇప్పుడు ప్రధాన కేసులకు సంబంధించిన వ్యక్తులే ఎక్కువ. తిరుమల లడ్డూ కేసులో అరెస్టయిన పది మంది అక్కడే రిమాండ్లో ఉన్నారు. మహిళా డాన్గా గుర్తింపు పొందిన అరుణ, సీపీఎం హత్య కేసులో నిందితురాలు కామాక్షి కూడా అక్కడే ఉన్నారు. వైఎస్సార్సీపీకి చెందిన మాజీ మంత్రి జోగి రమేష్ , పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, కాకాణి గోవర్ధన్ రెడ్డి వంటి వ్యక్తుల రిమాండ్ కూడా ఇదే జైల్లో కొనసాగింది.ఇక విజయవాడ జిల్లా జైలూ వీఐపీలతో నిండిపోయిన పరిస్థితిలో ఉంది. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి), లిక్కర్ స్కాం ప్రధాన నిందితుడు కేసిరెడ్డి రాజశేఖరరెడ్డి , ఎస్పీవై డిస్టిలరీస్కు చెందిన సజ్జల శ్రీధర్ రెడ్డి , సీనియర్ ఐపీఎస్ అధికారి సంజయ్ వంటి వారు అక్కడే ఉన్నారు. గతంలో చిన్న నేరస్తులు ఎక్కువగా ఉండే ఈ జైలు, ఇప్పుడు భారీ సెక్యూరిటీ అవసరమయ్యే వీఐపీలతో నిండి సిబ్బందికి సవాలుగా మారింది. ఈ పరిస్థితులు చూస్తుంటే, ఏపీలో రాజకీయాలు, పోలీసు కేసులు, జైలు వాతావరణం అన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి పోయినట్లు స్పష్టంగా కనిపిస్తోంది.

# లగోల్డ్ ఈటీఎఫ్‌లలో భారీ పెట్టుబడులు...




దేశీయ గోల్డ్ ఈటీఎఫ్‌లలో భారీ పెట్టుబడులు పోగవుతున్నాయి. గత కొన్ని నెలలుగా రికార్డు స్థాయిలో ధరలు పెరుగుతుండటంతో గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌లోకి నిధులు వరదలా వచ్చి చేరుతున్నాయి. మ్యూచువల్ ఫండ్స్ అసోసియేషన్ యాంఫీ విడుదల చేసిన డేటా ప్రకారం, ఈ ఏడాది జనవరి నెలకు సంబంధించి గోల్డ్ ఈటీఎఫ్ విభాగంలో ఏకంగా రూ. 24,039.96 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇది గతేడాది జనవరిలో వచ్చిన రూ. 11,647 కోట్ల కంటే రెట్టింపు కావడం విశేషం.అంతేకాకుండా ఇదే నెలలో ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలోకి వచ్చిన రూ. 24,028 కోట్ల కంటే కూడా కూడా ఎక్కువ గోల్డ్ ఈటీఎఫ్‌లలోకి నిధులు రాడం విశేషం. ఇక, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులకు సంబంధించి జనవరి నెలలో నిధులు 14 శాతం తగ్గి రూ. 24,028 కోట్లు వచ్చాయి. ఇవి వరుసగా రెండో నెలా తగ్గుముఖం పట్టాయి. గ్లోబల్ మార్కెట్లలో నెలకొన్న స్తబ్దత, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ఇన్వెస్టర్లు ఈక్విటీల్లో మదుపు చేసేందుకు జాగ్రత్త పడ్డారు. ఇదే సమయంలో బంగారం ధరలు పుంజుకోవడం వల్లనే గోల్డ్ ఈటీఎఫ్‌లో ఇన్వెస్ట్ చేసేందుకు మొగ్గు చూపారు. దీంతో మ్యూచువల్ ఫండ్ సంస్థల(ఏఎంసీ) నిర్వహణలో ఉన్న మొత్తం ఆస్తుల విలువ రూ. 81.01 లక్షల కోట్లకు చేరింది.

## ఇరాన్ నుంచి దిగుమతుల సమాచారాన్ని కోరిన అమెరికా




ఇరాన్ నుంచి పెట్రోలియం ఉత్పత్తులను దిగుమతి చేసుకున్న ఆరోపణలపై, కంపెనీ నుంచి అమెరికా ఏజెన్సీ సమాచారాన్ని కోరినట్లు అదానీ గ్రూప్ సంస్థ అదానీ ఎంటర్‌ప్రైజెస్ తెలిపింది. అమెరికా ఆంక్షలు ఎదుర్కొంటున్న సంస్థలతో లావాదేవీలపై దర్యాప్తులో భాగంగా, ఈనెల 4న అమెరికా ఆర్థిక శాఖకు చెందిన ఆఫీస్ ఆఫ్ ఫారిన్ అసెట్స్ కంట్రోల్ (ఓఎఫ్ఏసీ) ఈ సమాచారాన్ని కోరినట్లు అదానీ ఎంటర్‌ప్రైజెస్ వెల్లడించింది.
2025 జూన్‌లో వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదికకు సంబంధించిన చర్చల తర్వాత ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. అమెరికా ఆంక్షల నుంచి తప్పించుకునేందుకు ఉన్న నౌకా మార్గాల్లో ఇరాన్ నుంచి ఎల్‌పీజీను అదానీ గ్రూప్ కంపెనీలు దిగుమతి చేసుకున్నాయని నివేదిక ఆరోపించింది.

## వెనెజువెలా చమురుతో భారత్‌కు 3 బిలియన్ డాలర్ల ఆదా




అమెరికాతో ట్రేడ్ డీల్‌పై అంగీకారానికి వచ్చిన భారత్.. వెనెజువెలా నుంచి చమురు కొనుగోళ్లకు సిద్ధమైంది. ఈ నిర్ణయంతో మన దేశానికి ఏటా దాదాపు 3 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.27వేల కోట్లు) ఆదా కానుందట. ఈ మేరకు ఎస్‌బీఐ రీసెర్చ్ రిపోర్ట్ వెల్లడించింది. భారత్ చమురు కొనుగోళ్లను రష్యా నుంచి వెనెజువెలాకు మళ్లిస్తే దిగుమతుల వ్యయం భారీగా తగ్గుతుందని ఈ నివేదిక పేర్కొంది. "వెనెజువెలా చమురు బ్యారెల్‌పై 10-12 డాలర్ల వరకు డిస్కౌంట్ లభిస్తే.. ఆ చమురును ఎంచుకోవడం భారత్‌కు లాభదాయకమే. రవాణా వ్యయం, ఇతర ఖర్చులన్నీ తీసేసినా ఏటా మన దేశానికి చమురు దిగుమతుల బిల్లు 3 బిలియన్ డాలర్ల మేర తగ్గుతుంది. ప్రస్తుతం చమురు ధరల డేటా ప్రకారం.. వెనెజువెలా ముడిచమురు బ్యారెల్ ధర దాదాపు 51 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది" అని ఎస్‌బీఐ రీసెర్చ్ తమ నివేదికలో తెలిపింది. భారత్ తమ ముడి చమురు కొనుగోళ్లను రష్యా నుంచి వెనెజువెలాకు మళ్లిస్తే.. ఖర్చు విషయంలో అనేక అంశాలను పరిగణించాల్సి ఉంటుంది. డిస్కౌంట్ ఎంత వస్తుంది.. రవాణా ఖర్చులు, సమయం, బీమా వంటి వాటిని పరిగణనలోకి తీసుకుని మన వ్యయాలను లెక్కలేసుకోవాలి. భౌగోళికపరంగా వెనెజువెలా మనకు చాలా దూరంలో ఉంటుంది. అక్కడి నుంచి చమురు రవాణాకు పట్టే సమయం.. పశ్చిమాసియా దేశాలతో పోలిస్తే ఐదు రెట్లు ఎక్కువ. ఇక, రష్యా నుంచి వచ్చే సమయం కంటే రెట్టింపు. దీంతో వెనెజువెలా చమురుకు రవాణా వ్యయం అదనపు భారం అవుతుందని విశ్లేషకులు చెబుతున్నారు.
అయితే, రష్యా నుంచి డిస్కౌంట్ ధరకు చమురు సుదీర్ఘకాలం లభించే అవకాశం లేదనే వాదనలు కూడా ఉన్నాయి. ఉక్రెయిన్‌తో యుద్ధ పరిస్థితులు తగ్గుముఖం పడితే డిస్కౌంట్ ఆగిపోవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఈ పరిణామాల వేళ వెనెజువెలా చమురు కొనుగోళ్లకు భారత్ మొగ్గుచూపడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# రూ.1,000 కోట్లతో ఐఐఎల్ విస్తరణ




హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఇండియన్ ఇమ్యునలాజికల్స్ లిమిటెడ్ ౹ఐఐఎల్౹ తన పరిశోధన, ఉత్పత్తి కార్యకలాపాలను విస్తరించనుంది. దీంతో పాటు కొత్త మార్కెట్లలో అడుగుపెట్టే ప్రయత్నాలు చేస్తోంది. దక్షిణ అమెరికా దేశాలకు టీకాలు, ఔషధ ఉత్పత్తులు అందించేందుకు అవసరమైన రిజిస్ట్రేషన్ ప్రక్రియను మొదలు పెట్టినట్లు ఐఐఎల్ ఎండీ డాక్టర్ ఆనంద్ కుమార్ మంగళవారం ఇక్కడ ఈనాడుకు వెల్లడించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఎక్కువ సమయం పడుతుందన్నారు. మూడేళ్లలో ఈ దశను అధిగమించి, దక్షిణ అమెరికా దేశాల్లో అడుగుపెట్టాలనేది తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఐసీఎంఆర్ (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్) మంజూరు చేసిన నిధులతో 2 కొత్త టీకాలు అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇందులో ఒకటి డెంగీ టీకా కాగా, మరొకటి కేఎఫ్‌డీ వైరస్ టీకా. డెంగీ టీకాపై మొదటి దశ క్లినికల్ పరీక్షలు పూర్తి చేశామని, రెండో దశ పరీక్షలు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.
కేఎఫ్‌డీ వైరస్ కర్ణాటకలోని అటవీ ప్రాంతాలకు దగ్గరగా ఉండే ప్రజలకు ప్రాణాంతకంగా మారుతోందని, దీని వల్ల టిక్ బార్న్ హెమరేజిక్ ఫీవర్ వస్తుందని అన్నారు. దీన్ని అదుపు చేసే లక్ష్యంతో కేఎఫ్‌డీ టీకా ఆవిష్కరించే యత్నాల్లో ఉన్నామని.. దీనిపై మొదటి దశ క్లినికల్ పరీక్షలు త్వరలో ప్రారంభిస్తామన్నారు.

## వాహనాల రిటైల్ అమ్మకాలకు జీఎస్టీ బూస్ట్



దేశీయ వాహన పరిశ్రమలో కంపెనీలు సరికొత్త రికార్డు అమ్మకాలను సాధించాయి. ఈ ఏడాది జనవరిలో దేశీయ ఆటో పరిశ్రమ రిటైల్ అమ్మకాలు దాదాపు 18 శాతం పెరిగి 27 లక్షల యూనిట్లకు చేరాయని డీలర్ల సంఘం ఫాడా మంగళవారం ప్రకటనలో వెల్లడించింది. గతేడాది పండుగ సీజన్‌కు ముందు కేంద్రం ప్రకటించిన జీఎస్టీ సంస్కరణలకు దోహదపడ్డాయి. గత నెలలో పంటకోత, వివాహ వేడుకల సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో గిరాకీ సానుకూలంగా ఉ ఒడటం వంటి అంశాలు కూడా అమ్మకాలు పెరిగేందుకు ప్రధాన కారణాలు. ఫాడా డేటా ప్రకారం, జనవరిలో మొత్తం రిటైల్ అమ్మకాలు 27,22,558 యూనిట్లకు చేరాయి.
గతేడాది ఇదే నెలలో 23,14,940 యూనిట్లతో పోలిస్తే ఇది 17.61 శాతం పెరిగింది. ఇందులో ప్యాసింజర్ వాహనాల రిటైల్ అమ్మకాలు 7 శాతం పెరిగి 5,13,475 యూనిట్లుగా నమోదయ్యాయి. మెట్రో ప్రాంతాల్లో కంటే గ్రామీణ ప్రాంతాల్లో అమ్మకాలు 14.43 శాతం పెరిగాయి.
పట్టణ ప్రాంతాల్లో మాత్రం 2.75 శాతం వృద్ధి నమోదైంది. ముఖ్యంగా ఎస్‌యూవీ, కాంపాక్ట్ ఎస్‌యూవీ, ఎంట్రీ-లెవల్ కార్లకు తిరిగి డిమాండ్ కనిపిస్తోందని ఫాడా అధ్యక్షుడు సీ ఎస్ విఘ్నేశ్వర్ పేర్కొన్నారు. ద్విచక్ర వాహన విభాగంలో 18,52,870 యూనిట్లు, త్రీ-వీలర్ విభాగంలో 19 శాతం, కమర్షియల్ విభాగంలో 15 శాతం అమ్మకాలు పెరిగాయి. ట్రాక్టర్ అమ్మకాలు అధికంగా 23 శాతం పెరిగాయని ఫాడా వెల్లడించింది.

## వచ్చే ఏడాది మొదటి ఏఐ గ్లాసెస్‌ను విడుదల చేయనున్న గూగుల్



గ్లోబల్ టెక్ దిగ్గజం గూగుల్ వచ్చే ఏడాదిలో తన మొదటి ఏఐ-ఆధారిత స్మార్ట్ గ్లాసెస్‌ను విడుదల చేయనున్నట్టు వెల్లడించింది. కంపెనీ ప్రధానంగా శాంసంగ్, జెంటిల్ మాన్‌స్టర్‌లతో కలిసి, వార్బీ పార్కర్ల భాగస్వామ్యంతో రెండు రకాల గ్లాసెస్‌ను అభివృద్ధి చేస్తోంది. జెమిని ఏఐ అసిస్టెంట్‌ని ఉపయోగించి స్క్రీన్-ఫ్రీ ద్వారా ఆడియో-ఓన్లీ ఏఐ గ్లాసెస్‌తో పాటు నావిగేషన్, ట్రాన్స్‌లేషన్, ఇతర ప్రైవేట్ సమాచారాన్ని చూపించే ఇన్-లెన్స్ స్క్రీన్‌తో డిస్ప్లే-ఎనేబుల్డ్ ఏఐ గ్లాసెస్ తీసుకొచ్చేందుకు గూగుల్ పనిచేస్తోంది. ఇదివరకు గూగుల్ 2012లో స్మార్ట్‌గ్లాసెస్ అభివృద్ధి చేసేందుకు ప్రయత్నించింది. కానీ, ఏఐ టెక్నాలజీ, ఇతర హార్డ్‌వేర్ సామర్థ్యం పరిమితంగా ఉండటంతో ఆ ప్రయత్నాలను వదిలిపెట్టింది. అయితే, ఇప్పుడు ఏఐ టెక్నాలజీ మెరుగ్గా ఉ ఒడటంతో ఆండ్రాయిడ్ ఎక్స్‌ఆర్‌పై కొత్త స్మార్ట్ గ్లాసెస్‌ను రూపొందిస్తోంది. అది గతం కంటే మరింత ఆచరణాత్మక, ఏఐ ఫీచర్స్‌తో తీసుకురానున్నట్టు గూగుల్ తెలిపింది. మరోవైపు, గూగుల్‌కు మెటా-రేబాన్‌కు చెందిన స్మార్ట్ గ్లాసెస్, స్నాప్, ఆలీబాబా, యాపిల్‌ల నుంచి పెరుగుతున్న పోటీ నేపథ్యంలో మరింత సమర్థవంతంగా ఏఆర్, ఏఐ ఉత్పత్తులపై కృషి చేస్తోంది. గూగుల్ ఇప్పటికే రూపొందించిన ప్రోటోటైప్‌లలో గూగుల్ మ్యాప్స్, గూగుల్ మీట్ లాంటి యాప్‌ల కోసం ఏఆర్ ఓవర్‌లేతో ఉన్న మోనోక్యులర్, బైనాక్యులర్ డిస్‌ప్లేలను కలిగి ఉంది. కానీ, ఏఐ టెక్నాలజీ, ఇతర హార్డ్‌వేర్ సామర్థ్యం పరిమితంగా ఉ ఒడటంతో ఆ ప్రయత్నాలను వదిలిపెట్టింది. అయితే, ఇప్పుడు ఏఐ టెక్నాలజీ మెరుగ్గా ఉండటంతో ఆండ్రాయిడ్ ఎక్స్‌ఆర్‌పై కొత్త స్మార్ట్ గ్లాసెస్‌ను రూపొందిస్తోంది. అయితే, ఇప్పుడు ఏఐ టెక్నాలజీ మెరుగ్గా ఉండటంతో ఆండ్రాయిడ్ ఎక్స్‌ఆర్‌పై కొత్త స్మార్ట్ గ్లాసెస్‌ను రూపొందిస్తోంది. అది గతం కంటే మరింత ఆచరణాత్మక, ఏఐ ఫీచర్స్‌తో తీసుకురానున్నట్టు గూగుల్ తెలిపింది.స్మార్ట్‌ఫోన్‌లకు వైర్‌లెస్‌గా కనెక్ట్ చేయడం ద్వారా తేలికగా ఉంటుందని కంపెనీ చెబుతోంది.

## తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరిగాయి...!



తగ్గినట్లే తగ్గిన బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి. యూఎస్ ఫెడ్‌కు కొత్త ఛైర్మన్ నియామకం, సీఎంఈ మార్జిన్‌ను పెంచడం, గరిష్ఠాల వద్ద భారీ ప్రాఫిట్ బుకింగ్ కారణంగా ఈ రెండు లోహాల ధరలు భారీగా పతనమైన సంగతి తెలిసిందే. దీన్ని అవకాశంగా తీసుకుని మదుపర్లు దీర్ఘకాలిక వ్యూహంతో కొనుగోళ్లకు దిగడంతో వీటికి మళ్లీ డిమాండ్ ఏర్పడింది. దీంతో అంతర్జాతీయ స్పాట్ మార్కెట్‌లో బంగారం ఔన్సు 4,887 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. వెండి 85.98 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. దీంతో దేశీయంగానూ ఈ రెండు లోహాల ధరలు పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి 10 గ్రాముల మేలిమి పసిడి ధర రూ.1.56 లక్షల వద్ద కొనసాగుతుండగా.. కిలో వెండి ధర రూ.2.74 లక్షలు పలుకుతోంది. సోమవారం ధరలతో పోలిస్తే బంగారం దాదాపు రూ.6 వేలు పెరగ్గా.. వెండి రూ.20 వేలకు పైగా పెరిగింది. కమొడిటీల ట్రేడింగ్ జరిగే ఎంసీఎక్స్‌లోనూ 10 గ్రాముల బంగారం ఏప్రిల్ కాంట్రాక్టు ధర రూ.1.51 లక్షల వద్ద ట్రేడవుతుండగా.. కిలో వెండి రూ.2.60 లక్షల వద్ద కొనసాగుతోంది.

## నాటికి భారత్‌లో 35 బిలియన్ డాలర్ల పెట్టుబడులు




2030 నాటికి భారత్‌లో వివిధ వ్యాపారాల్లో 35 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెడతామని ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ వెల్లడించింది. ఉపాధి కల్పన, వ్యాపార విస్తరణ కోసం ఈ ప్రణాళికలను ప్రకటించింది. దిల్లీలో జరిగిన అమెజాన్ సంభవ్ సమిట్‌లో ఈ ప్రకటన చేసింది. గత 15 ఏళ్లలో భారత్‌లో అమెజాన్ 40 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెట్టింది. భారతదేశ విస్తృత డిజిటల్, ఆర్థిక ప్రాధాన్యతలకు అనుగుణంగా ఏఐ ఆధారిత డిజిటలైజేషన్, ఎగుమతి వృద్ధి, ఉద్యోగ సృష్టి లక్ష్యంగా ఈ పెట్టుబడులు ఉంటాయని వెల్లడించింది. అమెజాన్ ఇప్పటివరకు 12 లక్షల వ్యాపారాలను డిజిటలైజ్ చేసిందని, 2024లో సుమారు 2.8 మిలియన్ల మందికి ప్రత్యక్ష, పరోక్ష, సీజనల్ ఉద్యోగాలు లభించాయని పేర్కొంది. 2030 నాటికి అదనంగా 10 లక్షల ఉద్యోగాల సృష్టి లక్ష్యంగా పెట్టుకుంది. "గత 15 ఏళ్లుగా భారత్ డిజిటల్ ప్రయాణంలో భాగమైనందుకు సంతోషంగా ఉంది. మా సంస్థ వృద్ధి.. భారత ప్రభుత్వ ఆత్మనిర్భర్, వికసిత్ లక్ష్యాలకు అనుగుణంగా ఉంది. భారత్‌లో చిన్న వ్యాపారాలకు డిజిటల్ మౌలిక సదుపాయాలను అందించడంలో, లక్షలాది ఉ ద్యోగాలను సృష్టించడంలో, మేడ్ ఇన్ ఇండియాను ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్లే దిశగా మేం భారీగా పెట్టుబడులు పెట్టాం" అని అమెజాన్‌లో ఎమర్జింగ్ మార్కెట్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అమిత్ అగర్వాల్ అన్నారు. కొత్త పెట్టుబడుల గురించి ప్రకటన చేస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

# పొలం పనులు చేస్తూ.. ఉన్నత కొలువు సాధించింది!





'వ్యవసాయ కూలీ కుటుంబం. చదువుకుంటూనే పొలం పనులకెళ్లిన అనుభవం..' పల్లెల్లో చదువుకునే ఎంతోమంది విద్యార్థులకి తెలిసిందే. అయితే కలుపు తీసిన ఆ చేతులకి కలం తోడైతే ఎన్నో విజయాలు సాధించవచ్చని కొంతమందికి మాత్రమే అర్థమవుతుంది. అలాంటి విజయమే ఇటీవల విడుదలైన గ్రూపు-2 ఫలితాల్లో కర్నూలుకి చెందిన వ్యవసాయ కూలీ విజయలక్ష్మి సాధించారు. అసిస్టెంట్ సెక్షన్ అధికారి(ఎఎస్ఓ)గా ఎంపికైన ఆమె ఇంకొన్ని రోజుల్లో రాష్ట్ర సచివాలయంలో బాధ్యతలు స్వీకరించనున్నారు.

పగలంతా కూలీ చేసుకుని, రాత్రుళ్లు చదువుకుని ఆమె ఈ విజయం సొంతం చేసుకున్నారు. 'విజయం' తన ఒంటి పేరు మాత్రమే కాదని నిరూపించి ఎంతోమందిలో స్ఫూర్తినింపుతున్నారు. వ్యవసాయ కూలీ కుటుంబంలో పుట్టిన విజయలక్ష్మి కర్నూలు జిల్లా రుద్రవరం మండలం, యల్లావతుల గ్రామంలో నివసిస్తున్నారు.

పాఠశాల చదువు గ్రామంలోనే పూర్తిచేశారు. నంద్యాలలో డిగ్రీ చదివారు. అమ్మనాన్నతో పాటు చదువుకుంటూనే వీలు చిక్కినప్పుడల్లా పొలం పనులు చేసిన అనుభవం ఉంది. కూతుర్ని బ్యాంకు ఉద్యోగిగా చూడాలని విజయలక్ష్మి తల్లిదండ్రులు ఆశపడ్డారు. కానీ ఇప్పుడు ఆమె అంతకుమించిన హోదాతో నిలబడ్డారు.

భర్త ప్రోత్సాహంతోనే: విజయలక్ష్మికి చెన్నయ్యతో వివాహం తరువాత ఆమె జీవితం మరో మలుపు తిరిగింది. గ్రామంలో నివసిస్తున్న మరో వ్యవసాయ కూలీ కుటుంబానికి చెందిన చెన్నయ్య, విజయలక్ష్మి ప్రేమ వివాహం చేసుకున్నారు. పెళ్లి అయిన దగ్గర నుండి ఆమెని పుట్టింటివారు దూరం పెట్టారు. ఆఖరి బిడ్డగా పుట్టి అమ్మానాన్న ప్రేమని అనుభవించిన విజయలక్ష్మికి ఒక్కసారిగా వారు దూరమవ్వడం ఎంతో కుంగదీసింది. ఎన్నో రోజులు ఏడ్చి ఏడ్చి కళ్లు కాయలు కట్టేవి. ఆ బాధలోనే భర్త చెన్నయ్య ఆమెకి ఎంతో అండగా నిలబడ్డారు. 'మీ అమ్మానాన్న కోరుకున్న స్థానం కంటే నువ్వు మరింత ఉన్నత స్థితిలో ఉండేలా సిద్ధమవ్వు' అని ఆమెకి ధైర్యం నూరిపోశారు.

అనుకోని ప్రమాదం:

భార్యని చదువుకునేందుకు ఇంతలా ప్రోత్సహించిన చెన్నయ్య ప్రాథమిక విద్య కూడా అభ్యసించలేదు. అయినా చదువు విలువ తెలుసుకున్నవాడు. తన కుటుంబంలో 9 మంది తోబుట్టువుల్లో ఎవ్వరికీ అబ్బని విద్య, తన ఇల్లాలికి అందించాలని లక్ష్యం పెట్టుకున్నారు. ఉన్నత విద్య చదవడం ఒక్కటే కాదు, ఉన్నత కొలువు సాధించేవరకు పోరాడమని చెప్పారు. భార్యకి అండగా నిలబడాలనుకున్న అతని కల రోడ్డు ప్రమాద రూపంలో చెదిరిపోయింది.

కోచింగ్‌ని మధ్యలోనే వదిలేసి : పొలం పనులు చేసుకునే విజయలక్ష్మి దంపతులు అప్పు చేసి మరీ ట్రాక్టరు కొని బాడుగకి తిప్పేవారు. భార్య చదువుకి తను ఎంత కష్టపడినా చాలదు అనుకున్న చెన్నయ్య కోచింగ్ కోసం ఆమెని హైద్రాబాద్ కూడా పంపించారు. అయితే 2023లో చెన్నయ్య రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. కాలు తీవ్రంగా దెబ్బతింది. భర్త పరిస్థితి తెలిసిన విజయలక్ష్మి కోచింగ్‌ని మధ్యలోనే వదిలేసి గ్రామానికి చేరుకున్నారు. మంచానికే పరిమితమైన భర్తకి వైద్యం చేయించాలి. కుటుంబాన్ని సాకాలి. తన కళ్లముందున్న ఈ సవాళ్లని అధిగమిస్తూనే భర్త కలల స్వప్నాన్ని నెరవేర్చాలనుకున్నారు.

అవమానాలు.. హేళనలు: 'శ్రమ నీ ఆయుధమైతే, విజయం నీ వశమవుతుంది' అన్న సూక్తిని ఒంట బట్టించుకున్న విజయలక్ష్మి మళ్లీ పొలం పనులకెళ్లడం ప్రారంభించారు. అప్పుడు తనకి ఎదురైన అనుభవాన్ని ఆమె ఇలా చెప్పారు. 'పెళ్లయ్యాక భార్యని చదివిస్తున్నాడు. ఉద్యోగం కోసం కోచింగ్‌కి పంపించాడు.

ఇప్పుడు ఏమైంది. అంతా తల్లకిందులైంది. మనలాంటోళ్లకి ఇవన్నీ అవసరమా? కూలీ చేసుకు న్నామా, నాలుగు రాళ్లు సంపాదించమా అన్నట్లు ఉండాలి కానీ, లేనిపోని ఆశలకిపోవడం అవసరమా?'అని హేళనచేసేవాళ్లు. 'ఆడపి ల్లకి చదువు ఎందుకు' అన్న ధోరణి ఇప్పటికీ ఉంది. నేను పెళ్లయిన తరువాత కూడా చదువుతున్నానని చాలామంది తక్కువగా మాట్లాడే వారు. అయినా నేను అవేమీ పట్టించుకోలేదు. మౌనంగా ఉండేదాన్ని. నా విజయంతోనే వాళ్లకి సమాధానం చెప్పాలనుకున్నాను' అంటున్న విజయలక్ష్మి లాంటిఆడపిల్లలు, గృహిణులు మన చుట్టూ ఎంతోమంది.

పగలు పొలం పని.. రాత్రుళ్లు చదువు: విజయలక్ష్మి సాహచర్యంలో ఇప్పుడు చెన్నయ్య పూర్తిగా కోలుకున్నాడు. పొలం పనులుకెళ్తూనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్‌కి విజయలక్ష్మి దరఖాస్తు చేసుకున్నారు. పగలు పొలం పనులకి వెళ్లేవారు. రాత్రుళ్లు సొంతంగా నోట్సు తయారుచేసుకుని చదువుకునేవారు. కూలికెళ్తే ఆమెకి దక్కేవి రోజుకి రూ.200 నుండి రూ.300 మాత్రమే. వాటి కోసమే పనికి వెళ్లాల్సిన ఆర్థిక పరిస్థితి ఆమెది. పెళ్లయ్యిన ఆడపిల్లల్లో కొంతమంది కుటుంబ బాధ్యతల్లో తలమునకలవుతూ తమ కలల చదువుకు దూరమవ్వడం చాలాసార్లు విన్నాం. అవకాశం ఉన్న మరికొంతమంది మహిళలు చదువుకుని కొలువులు సాధించడం చూశాం. కానీ విజయలక్ష్మి కథ వేరు. పరిస్థితి వేరు. అమ్మానాన్న ప్రేమకి దూరమైంది. భర్త అనారోగ్యానికి గురయ్యాడు. ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టాయి. అయినా తను ఎక్కడా వెనుకడుగు వేయలేదు.

సవాళ్లని ఎదుర్కొంటూ లక్ష్యం చేరింది. చెన్నయ్య కలలు గన్న ఉన్నతాధికారి కొలువు కోసం ఇంకా చదువుతాను అంటోంది. విత్తు నాటిన ఆ చేతులు, నారు పోసిన ఆ చేతులు, కలుపు తీసిన ఆ చేతులు ఇప్పుడు కలం పట్టుకుని ఫైళ్ల మీద సంతకాలు పెట్టడానికి సిద్ధమయ్యాయి. 'ఏమేవ్, ఒసేరు, విజయా' అని పిలిచిన నోళ్లు ఇప్పుడు 'మేడమ్ విజయలక్ష్మి' అని పిలుస్తున్నాయి.

## మేయర్ పదవి కోసం

# రూ. 8 కోట్ల చెల్లింపులు

నిజామాబాద్: తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీలకు, నగర పాలకాలకు ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహించబోతోంది. ఇప్పటికే నామినేషన్ల స్వీకరణ మొదలైంది. ఆశావాహులు పోటీపడి నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది కాబట్టి.. ఆ పార్టీ నుంచి పోటీ చేయడానికి చాలామంది ముందుకు వస్తున్నారు. ఒక్కో కౌన్సిలర్ స్థానానికి ఇద్దరు లేదా ముగ్గురు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీలో ఉన్నారు.అభ్యర్థుల నుంచి విపరీతమైన పోటీ ఉండడంతో కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఎవరికి టికెట్లు కేటాయించాలో తెలియక సతమతమవుతున్నారు. చైర్మన్లను ఇప్పటికే ప్రకటించకూడదని.. అన్ని స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవాలని.. ఆ తర్వాతే సమీకరణాల ఆధారంగా చైర్మన్ పదవులు కేటాయించాలని రేవంత్ రెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారు. పలు ప్రాంతాలకు ఎన్నికల పర్యవేక్షకులుగా మంత్రులను ముఖ్యమంత్రిని నియమించారు. వారంతా కూడా ఆయా ప్రాంతాలలో సమాలోచనలు.. సమావేశాలు నిర్వహిస్తున్నారు.ఒకవైపు ఎన్నికల ప్రక్రియ జరుగుతుండగానే.. మరోవైపు మున్సిపాలిటీలకు.. కార్పొరేషన్లకు భారీగా ఆదాయం వస్తోంది. ఎన్నికల్లో పోటీ చేసేవారు కచ్చితంగా ఆయా మున్సిపాలిటీలకు.. కార్పొరేషన్లకు ఆస్తి పన్ను బకాయిలు చెల్లించాల్సి ఉంటుంది. ఇలా అభ్యర్థులు పన్నులు చెల్లిస్తున్న నేపథ్యంలో మునిసిపాలిటీలకు.. కార్పొరేషన్లకు దండిగా ఆదాయం వస్తోంది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో నిజామాబాద్ కార్పొరేషన్ కు ఏకంగా ఒక అభ్యర్థి 8 కోట్ల 16 లక్షలను చెల్లించింది. ఆమె ఇలా చెల్లించడం ఒకరకంగా సంచలనం కలిగించింది. నిజామాబాద్ నగర కార్పొరేషన్ పోటీలో ఉన్న శమంత నరేందర్ రెడ్డి ఏకంగా 8,16,65,000 కోట్ల ఆస్తి పన్ను బకాయి చెల్లించింది. శమంత కుటుంబానికి ఓ హోటల్ ఉంది. 2009 నుంచి ఈ హోటల్ ఆస్తిపన్ను చెల్లించలేదు. దీనిపై నిజామాబాద్ నగర్ కార్పొరేషన్ అధికారులు హైకోర్టు దాకా వెళ్లారు. శమంత కుటుంబ సభ్యులు కూడా హైకోర్టుకు వెళ్లారు. ఇరుబ్బక్షాల మధ్య దాదాపు 17 సంవత్సరాల పాటు కోర్టులో వాదనలు జరిగాయి. చివరికి హైకోర్టు ఆస్తి పన్ను చెల్లించాలని తీర్పు ఇవ్వడంతో.. శమంత అన్ని కోట్లు కట్టేసింది. ఈమె అధికార కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీలో ఉంది. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తే మేయర్ అవ్వాలని ఈమె భావిస్తున్నారు. దానికంటే ముందుగానే 8 కోట్లకు మించిన ఆస్తి పన్ను నిజామాబాద్ కార్పొరేషన్ కు చెల్లించారు.

# ఎట్టకేలకు ట్రేడ్ డీల్...

## 18 శాతానికి తగ్గనున్న టారిఫ్

న్యూఢిల్లీ,: భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరిందని అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ ప్రకటించారు. మరోవైపు భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాన్ని అమెరికా 18 శాతానికి తగ్గించిందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు.అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని మోదీ ఇరువురూ ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు.అమెరికా, భారత్ మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరిందని, భారతీయ దిగుమతులపై అమెరికా సుంకాన్ని 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తున్నామని అధ్యక్షుడు ట్రంప్ ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు."భారతదేశంలో తయారైన ఉత్పత్తులపై అమెరికాలో విధించే సుంకాలు ఇకపై 18 శాతానికి తగ్గనున్నాయని తెలిసి నాకు సంతోషంగా ఉంది" అని ప్రధాని మోదీ అన్నారు."ప్రధాని మోదీపై అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిడి స్పష్టంగా కనిపిస్తోంది" అని ఈ ప్రకటన తర్వాత ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. చాలాసార్లు చెప్పినట్లుగా, అధ్యక్షుడు ట్రంప్ నిజంగా ప్రధానమంత్రి మోదీని చాలా మంచి స్నేహితుడిగా భావిస్తారు వాణిజ్య ఒప్పందం వార్తలతో నాకు చాల సంతోషంగా ఉంది. అమెరికా-భారతదేశం సంబంధం అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉంది" భారతదేశంలో అమెరికా రాయబారి సెర్గియో గోర్ ఇన్‌స్టాగ్రామ్‌లో రాత్రి పోస్ట్ చేశారు.దాదాపు ఏడాదికాలంగా రెండు దేశాల మధ్య సంబంధాలలో అనేక ఒడిదుడుకులు ఎదురవుతున్న నేపథ్యంలో సోమవారం రాత్రి రెండు దేశాల అగ్ర నాయకులు చేసిన ఈ ప్రకటన చాలా కీలకంగా మారింది.మొదట విధించిన సుంకాలతో పాటు, రష్యా నుంచి భారత్ చేసే చమురు కొనుగోళ్లపై అమెరికా 25 శాతం సుంకం విధించడంతో మొత్తం 50 శాతానికి చేరుకుంది. భారత ప్రధాని మోదీతో మాట్లాడటం గౌరవంగా ఉంది. ఆయన నా ప్రాణ స్నేహితులలో ఒకరు. తన దేశంలో శక్తివంతమైన, గౌరవనీయమైన నాయకుడు. వాణిజ్యం, రష్యా-యుక్రెయిన్ యుద్ధాన్ని ముగించడం వంటి అనేక అంశాలపై మేము చర్చించాం. రష్యా చమురు కొనుగోలును ఆపివేసి, అమెరికా నుంచి, బహుశా వెనెజ్వెలా నుంచి మరింత చమురు కొనుగోలు చేయడానికి ఆయన అంగీకరించారు" ఇది యుక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధాన్ని ముగించడంలో సహాయపడుతుంది, ఈ యుద్ధం ప్రతివారం వేలమందిని చంపుతోంది. ప్రధానమంత్రి మోదీ పట్ల స్నేహం, గౌరవం కారణంగా, ఆయన విజ్ఞప్తి మేరకు, అమెరికా, భారతదేశం మధ్య తక్షణమే అమలులోకి వచ్చే వాణిజ్య ఒప్పందానికి మేము అంగీకరించాం. దీని కింద భారతీయ వస్తువులపై సుంకాన్ని 25 శాతం నుంచి 18 శాతానికి అమెరికా తగ్గించింది"భారత్ కూడా అమెరికాతో తన సుంకాలు, నాన్-టారిఫ్ అడ్డంకులను జీరో చేసే దిశగా ముందుకు సాగుతుంది. "బై అమెరికన్" విధానం కింద అమెరికా నుంచి మరిన్ని కొనుగోళ్లు చేయడానికి ప్రధానమంత్రి మోదీ తన నిబద్ధతను వ్యక్తం చేశారు. సాంకేతికత, వ్యవసాయం, బొగ్గు, అనేక ఇతర ఉత్పత్తులు ఉంటాయి""ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలు కలిసి పనిచేసినప్పుడు, అది మన ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుంది. పరస్పర ప్రయోజనం కోసం అపారమైన అవకాశాలను అందిస్తుంది""ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం అధ్యక్షుడు ట్రంప్ నాయకత్వం చాలా కీలకం. శాంతి కోసం ఆయన చేసే ప్రయత్నాలలో భారత్ ఆయనకు గట్టి అండగా నిలుస్తుంది. మా భాగస్వామ్యాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడానికి ఆయనతో కలిసి పనిచేయడానికి నేను ఎదురు చూస్తున్నాను" అని ప్రధాని మోదీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

# బల్లెంగా మారుతున్న అర్జున్

న్యూఢిల్లీ: అర్జున్. ఆకాశం లో అలుపు అనేది లేకుండా తిరుగుతుంది. తన చూపుతో ఎంతటి చిన్న వస్తువునైనా కనిపెడుతుంది. అది ప్రమాదకరం అని తెలిస్తే వెంటనే నాశనం చేస్తుంది. చూసి రమ్మంటే కాల్చివచ్చి బూడిదను తీసుకొస్తుంది. అలాగని ఇదేమి యుద్ధ విమానం కాదు. ఫైటర్ జెట్ కాదు. ఇంతకీ ఇదేంటంటే..పూర్వకాలంలో యుద్ధాలు చేస్తున్నప్పుడు పక్షులను కూడా వాడుకునేవారు. పక్షుల ద్వారా వర్తమానాలు మాత్రమే కాదు.. శత్రువుల సంబంధించిన స్థావరాలను కూడా గుర్తించేవా రు. ఆ స్థావరాలను పక్షుల ద్వారానే నాశనం చేయించేవారు. అప్పట్లో ఆ కాలంలో ఆధునికమైన విమానాలు లేవు కాబట్టి రాజులు పక్షులను తమ యుద్ధ తంత్రాలుగా.. యుద్ధానికి ఉపయోగపడే వస్తువులుగా వాడేవారు.నేటి ఆధునిక కాలంలో అత్యంత సామర్థ్యం ఉన్న విమానాలు.. డ్రోన్లు.. ఇంకా చెప్పాలంటే రకరకాల జెట్లు యుద్ధాలలో పాలుపంచుకుంటున్నాయి. అయితే ఈ కాలంలో కూడా పక్షులను యుద్ధ రీతులలో.. శత్రువుల స్థావరాలను కనుక్కోవడంలో ఉపయోగిస్తున్నారు. అయితే ఇందులో మన దేశం కూడా ఉంది. మన దేశానికి సంబంధించిన గూఢచారి వ్యవస్థ ఒక గద్దను ఏజెంట్ గా వాడుకుంటున్నది. సహజంగా గద్దలు గూఢచారులుగా వ్యవహరిస్తుంటాయి. వాటికి సరైన శిక్షణ ఇస్తే ఎలాంటి పని అయినా సరే చిటికెలో చేస్తాయి.మన దేశ గూఢచారి వ్యవస్థ శిక్షణ ఇచ్చిన గద్ద పేరు అర్జున్. ఇది దేశ సైనిక వ్యవస్థకు అండగా ఉంటున్నది. శత్రువుల స్థావరాలపై కన్నేస్తుంది.

శత్రువుల కదలికలను నిత్యం కనిపెడుతూనే ఉంటుంది. డ్రోన్లను గుర్తించి నిర్వీర్యం చేస్తుంది. దీనిని మనదేశ గూఢచారి వ్యవస్థ ఆకాశరాజు అని పిలుస్తోంది. ఇలాంటి గద్దలు మన దేశ గూఢచారి వ్యవస్థ వద్ద చాలా ఉన్నాయి. అయితే అందులో ఎలక్ట్రానిక్ సదుపాయాలు ఉన్న గద్ద మాత్రం అర్జున్ ఒక్కటే. ఇది సరిహద్దుల వెంబడి ప్రయాణిస్తూ ఉంటుంది. ఆకాశమార్గంలోనే శత్రువుల స్థావరాలను పసిగడుతూ ఉంటుంది. శత్రువులు వదిలిపెట్టే డ్రోన్ల కదలికలను ఎప్పటికప్పుడు గుర్తిస్తుంది. మనదేశ గూఢచార వ్యవస్థకు చేరవేరుస్తూ ఉంటుంది. కొన్ని సందర్భాలలో వాటిని నిర్వీర్యం చేసి.. కూల్చివేస్తుంది. ముఖ్యంగా సరిహద్దుల్లో తీవ్రవాదులు చొరబాట్లకి ప్రవేశించినప్పుడు.. అర్జున్ పసిగడుతుంది.. ఎప్పటికప్పుడు సమాచారాన్ని సైన్యానికి చేరవేరుస్తుంది.

# కొత్త పార్టీల కాలం...

విజయవాడ,: ఏపీలో జాతీయ పార్టీల కంటే ప్రాంతీయ పార్టీల హవా నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రాన్ని దశాబ్దాల కాలం ఏలింది. దానికి 1983లో బ్రేక్ పడింది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో ప్రాంతీయ పార్టీల హవా ప్రారంభం అయింది. కానీ 2014 వరకు ప్రాంతీయ పార్టీగా ఉన్న తెలుగుదేశం వర్సెస్ కాంగ్రెస్ అన్నట్టు పరిస్థితి ఉండేది. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్, తెలుగుదేశం, బిజెపి, వామపక్షాలు, ఎంఐఎం రాజకీయం చేసేవి. తరువాత కెసిఆర్ నేతృత్వంలోని టిఆర్ఎస్ ఆవిర్భవించింది. చిరంజీవి నేతృత్వంలోని ప్రజారాజ్యం, జయప్రకాష్ నారాయణ నేతృత్వంలోని లోక్‌సత్తా.. ఇలా చాలా పార్టీలు వచ్చాయి. కానీ రాష్ట్ర విభజన తర్వాత ఏపీలో జాతీయ పార్టీలు పక్కకు వెళ్లిపోయాయి. ప్రస్తుతం తెలుగుదేశం, జనసేన, వైయస్సార్ కాంగ్రెస్, బిజెపి క్రియాశీలక పార్టీలు గా ఉన్నాయి. అయితే మరో మూడు ప్రాంతీయ పార్టీలు రానున్నట్లు ప్రచారం నడుస్తోంది. అయితే అంతటి స్పేస్ ఏపీ రాజకీయాల్లో ఉంటుందా? అనే ప్రశ్న మాత్రం వినిపిస్తోంది. కానీ అవసరాలు, ఆకాంక్షల కోసం మూడు పార్టీలు ఏర్పాటు అవుతాయని పొలిటికల్ వర్గాల్లో ఒక ప్రచారం ఉంది.. అయితే అది కేవలం ప్రచారమా? నిజంగా కార్యరూపం దాల్చే అవకాశం ఉందా? కాలమే నిర్ణయించనుంది.మాజీ ఐపీఎస్ అధికారి ఏపీ వెంకటేశ్వరరావు నూతన రాజకీయ పార్టీ కోసం సన్నాహాలు చేస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఐఏఎస్ అధికారిగా ఉన్న ఆయన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో తీవ్ర అన్యాయానికి గురయ్యారు. అంతకుముందు చంద్రబాబు ప్రభుత్వానికి ప్రయోజనం కల్పించేందుకు వైసిపికి దెబ్బ కొట్టారని జగన్ అనుమానించారు. అందుకే వైసిపి హయాంలో వెంకటేశ్వరరావును పక్కనపెట్టారు. చివరకు ప్రమోషన్ రోజునే పదవీ విరమణ చేసుకోవాల్సి వచ్చింది. అయితే తనకు నష్టపరిచిన జగన్మోహన్ రెడ్డి విషయంలో కూటమి ప్రభుత్వం మెతక వైఖరి ప్రదర్శిస్తోందని వెంకటేశ్వరరావు లో ఒక బాధ ఉంది. పైగా తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ఆయన ప్రయత్నాలు చేశారని.. వర్కౌట్ కాలేదని ప్రచారం నడుస్తోంది. అందుకే సొంత పార్టీ ఏర్పాటు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా చంద్రబాబు అంటే ఇష్టపడని కమ్మ సామాజిక వర్గం నేతలు, బ్యూరోక్రాసివ్యవస్థలో పనిచేసిన మాజీ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కొత్త పార్టీ పెడతానని చాలా రోజుల కిందటే ప్రకటించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నెంబర్ 2 నేతగా ఎదిగిన ఆయన పార్టీకి గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వంతో పాటు రాజ్యసభ పదవిని సైతం వదులుకున్నారు.

ఆయనకు కూటమి పార్టీలో ఛాన్స్ లేదు. బిజెపిలో చేరే విషయంలో టిడిపి నుంచి అభ్యంతరాలు ఉన్నాయి. అందుకే ఆయన ఇప్పుడు సొంత పార్టీ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ముందుగా సొంత మీడియాను ఏర్పాటు చేసి తర్వాత పార్టీని ప్రారంభిస్తారని సమాచారం. జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని ఇష్టపడని రెడ్డి సామాజిక వర్గం నేతలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. మొత్తానికి అయితే ఇద్దరు అధినేతలను విభేదించే వారితో ఈ రెండు పార్టీల ఏర్పాటుకు రంగం సిద్ధం అవుతుండడం విశేషం.

# డీఎస్పీ నుంచి సిఐగా డిమోషన్

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఓ డీఎస్పీకి డిమోషన్ ఇచ్చింది. అతడికి డీఎస్పీ హోదా రద్దు చేసి ఇన్‌స్పెక్టర్ స్థాయికి తగ్గిస్తూ హోంశాఖ సంచలన ఉత్తర్వులు జారీ చేసింది. ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడు, ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్న దుగ్యాల ప్రణీత్ రావు డీఎస్పీ హోదాను రద్దు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. తక్కువ కాలంలోనే రూల్స్‌కు విరుద్ధంగా డీఎస్పీగా పదోన్నతి పొందటం పాటు.. ప్రొబేషన్ కాలంలోనే విధుల దుర్వినియోగానికి పాల్పడినందుకు గాను సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు హోంశాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సీవీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు.దీంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రణీత్‌రావుకు కల్పించిన యాక్సిలరేటెడ్ పదోన్నతి క్యాన్సిల్ అయింది. ఇకపై ఆయన ఇన్‌స్పెక్టర్ హోదాతోనే కొనసాగనున్నారు. సాధారణంగా తీవ్రవాద, ఉగ్రవాద కార్యకలాపాల అణచివేతలో విశేష ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు మాత్రమే తక్కువ కాలంలో యాక్సిలరేటెడ్ ప్రమోషన్ కల్పించే విధానం తెలంగాణలో అమల్లో ఉంది. అలాంటి కార్యకలాపాల్లో ప్రణీత్ రావు పనిచేయకపోయినా రాజకీయ లబ్ధి కోసం డీఎస్పీగా పదోన్నతి కల్పించడం అప్పట్లోనే కలకలం రేపింది. 2007 ఎస్సై బ్యాచ్‌లో దాదాపు 300 మంది విధులు నిర్వహిస్తుండగా.. ఒక్క ప్రణీత్ రావుకు మాత్రమే డీఎస్పీగా పదోన్నతి కల్పించారు. ఈ ఘటన వివాదానికి దారితీసింది.ప్రణీత్‌రావు సర్వీస్ చూసినట్లయితే.. ఎస్సై హోదాలో 2016 అక్టోబరు 24న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్‌కు బదిలీ అయ్యారు. 2023 డిసెంబరు 13 వరకు అక్కడే పనిచేశారు. ఎస్ఐబీలో ఆయన నేతృత్వంలోనే స్పెషల్ ఆపరేషన్స్ టార్గెట్ ఏర్పాటైంది. 2023 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన మరుసటి రోజు అంటే డిసెంబరు 4న ఎస్ఐబీ భవనంలోని సీసీ కెమెరాలను స్విచ్ఆఫ్ చేసి, ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లలోని హార్డ్‌డిస్కులు, అందులోని డేటాను ధ్వంసం చేశారు.ఈ వ్యవహారంలో ప్రణీత్‌రావు కీలకపాత్ర పోషించినట్లు సిట్ దర్యాప్తులో తేలింది. దీంతో అతడ్ని సస్పెండ్ చేయాలని నాటి ఇంటెలిజెన్స్ విభాగం అదనపు డీజీపీ 2024 జనవరి 17న ప్రభుత్వానికి సిఫారసు చేశారు. ఈ క్రమంలో అదే ఏడాది మార్చిలో ప్రణీత్‌రావును అధికారులు సస్పెండ్ చేశారు. ఆ తర్వాత జైలుకు కూడా పంపారు. తాజాగా అతడికి డిమోషన్ కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది

## 15 ఏళ్లుగా కలిసి పని చేయాలని అనుకుంటున్నాం..

# కథ విన్న వెంటనే ఆశ్చర్యపోయానన్న మహేష్



సూపర్ స్టార్ మహేష్ బాబు-దర్శకధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'వారణాసి' పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ గురించి దేశవ్యాప్తంగా చర్చ నడుస్తుండగా, తాజాగా మహేష్ బాబు ఇచ్చిన ఇంటర్వ్యూ మరింత ఆసక్తిని రేకెత్తించింది. సుమారు రూ.800 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమా వచ్చే సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. హాలీవుడ్ మార్కెట్‌ను కూడా లక్ష్యంగా పెట్టుకుని ఈ చిత్రాన్ని అంతర్జాతీయ స్థాయిలో విడుదల చేయాలని రాజమౌళి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. 'ఆర్ఆర్ఆర్'తో గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందిన రాజమౌళి, ఈ సినిమాను మరింత విస్తృత స్థాయిలో తీసుకెళ్లాలని భావిస్తున్నారు.

ఇటీవల 'వారణాసి' గ్లింప్స్ విడుదల సమయంలో మహేష్ బాబు, ప్రియాంక చోప్రా, పృధ్వీరాజ్ సుకుమారన్‌లతో కలిసి రాజమౌళి హాలీవుడ్‌లో ప్రత్యేక ఇంటర్వ్యూలు కూడా ఇచ్చారు. ఆ ఇంటర్వ్యూల్లో ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలు బయటపడ్డాయి. ముఖ్యంగా కథ ఎలా ప్రారంభమైందన్న అంశంపై మహేష్ బాబు చేసిన వ్యాఖ్యలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. మహేష్ బాబు మాట్లాడుతూ, "ఇంతకుముందు రాజమౌళి గారు నాతో ఎప్పుడూ కథ గురించి చర్చించలేదు. దాదాపు 15 ఏళ్లుగా మేమిద్దరం కలిసి పనిచేయాలని అనుకుంటున్నాం. 'ఆర్ఆర్ఆర్' తర్వాత కూడా దాదాపు ఒక సంవత్సరం పాటు ఆయన నుంచి ఎలాంటి స్టోరీ డిస్కషన్ జరగలేదు. ఆ తర్వాత ఒకరోజు తన ఆఫీస్‌కు పిలిచి ఈ కథను నేరేట్ చేశారు. ఆ కథ విన్న వెంటనే నేను ఆశ్చర్యపోయాను" అని తెలిపారు. ఈ సినిమాలో యాక్షన్, అడ్వెంచర్, మైథాలజీ, టైమ్ ట్రావెల్ వంటి విభిన్న అంశాలు మిళితమై ఉంటాయని మహేష్ వెల్లడించారు. "రాజమౌళి గారికి నేను పెద్ద అభిమాని. ఆయన దర్శకత్వంలో ఇలాంటి విభిన్నమైన కథలో నటించడం నాకు చాలా ఆనందంగా ఉంది. సినిమా ప్రాసెస్‌లో నన్ను పూర్తిగా ఇన్‌వాల్వ్ చేయడం మరింత ప్రత్యేకం" అని చెప్పారు. ఈ వ్యాఖ్యలు సినిమా మీద ఉన్న అంచనాలను మరింత పెంచాయి. అత్యాధునిక టెక్నాలజీ, విజువల్ ఎఫెక్ట్స్, అంతర్జాతీయ స్థాయి నిర్మాణ విలువలతో ఈ చిత్రం తెరకెక్కుతోంది. మహేష్ బాబు కెరీర్‌లోనే అత్యంత భారీ ప్రాజెక్ట్‌గా నిలుస్తున్న 'వారణాసి' గ్లోబల్ బాక్సాఫీస్‌ను లక్ష్యంగా పెట్టుకుని రూపొందుతుండటంతో, ఈ సినిమా భారతీయ సినిమాకు మరో మైలురాయిగా నిలుస్తుందనే అభిప్రాయం సినీ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# సెక్సీ డ్రెస్ లో రమ్మన్నారు...



అందంతో మాత్రమే కాదు, టాలెంట్ తో కూడా ఇండస్ట్రీ లో మంచి అవకాశాలను సంపాదించొచ్చు అని నిరూపించిన హీరోయిన్స్ లో ఒకరు ఐశ్వర్య రాజేష్ ప్రముఖ సీనియర్ హీరో రాజేష్ కుమార్తె గా ఈమె ఇండస్ట్రీ లోకి అడుగుపెట్టింది. లేడీ కమెడియన్ శ్రీలక్ష్మి స్వయంగా ఈమెకు మేనత్త. తమిళం లో ఎక్కువగా సినిమాలు చేస్తూ వచ్చిన ఐశ్వర్య రాజేష్, అక్కడ తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపుని ఏర్పాటు చేసుకుంది. తెలుగు లో ఈమె 'కౌసల్య కృష్ణమూర్తి' అనే చిత్రంతో ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత సాయి ధరమ్ తేజ్ హీరో గా నటించిన 'రిపబ్లిక్' లో హీరోయిన్ గా చేసింది. నాని 'టక్ జగదీశ్' చిత్రం లో ఈమె సెకండ్ హీరోయిన్ గా చేసింది. ఇవన్నీ ఒక ఎత్తు అయితే, టాలీవుడ్ లో ఆమె కెరీర్ ని పూర్తిగా మలుపు తిప్పిన చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'.గత ఏడాది సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ సినిమా కమర్షియల్ గా సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ గా నిల్చింది. ఇందులో ఐశ్వర్య రాజేష్ నటనకు కూడా మంచి మార్కులు పడ్డాయి. ఇదంతా పక్కన పెడితే రీసెంట్ గా ఈమె ఇచ్చిన ఒక ఇంటర్వ్యూ లో తన జీవితం లో ఎదురైనా కొన్న సంఘటనల గురించి చెప్పుకొచ్చింది. ఆమె మాట్లాడుతూ 'నేను కెరీర్ ప్రారంభ దశలో ఒక సినిమా కోసం ఆడిషన్స్ కి వెళ్లాను. ఆ చిత్ర డైరెక్టర్ నన్ను సెక్సీ నైట్ డ్రెస్ లో కనిపించమని అన్నాడు. నేను అందుకు ఒప్పుకోలేదు. ఆడిషన్స్ ఇవ్వకుండానే తిరిగి వచ్చేశాను. నా శరీరం కనిపించాలని అన్నాడు, ఆ సమయం లో నాకు చాలా కోపం వచ్చేసింది. నన్నే కాదు, ఇలా అతను గతం లో ఎంతమంది హీరోయిన్స్ ని అడిగి ఉంటాడో మీరే ఊహించుకోండి. నా సంఘటనని ఎప్పటికీ మర్చిపోలేను' అంటూ చెప్పుకొచ్చింది ఐశ్వర్య రాజేష్.ఐశ్వర్య రాజేష్ అందరి హీరోయిన్స్ లాగా హాట్ డ్రెస్ లో గ్లామర్ గా కనిపించగలదు, కానీ ఇప్పటి వరకు సినిమాల్లో అలాంటి పాత్రల్లో కనిపించలేదు. సంస్కార పక్షమైన దుస్తుల్లోనే కనిపించింది. ఇలాంటి వాళ్లకు కెరీర్ ఉండదని అందరూ అంటుంటారు. కానీ ఐశ్వర్య రాజేష్ తనకంటూ కొన్ని సిద్ధాంతాలను పెట్టుకొని, ఆ దిశగానే తన కెరీర్ ని సాగిస్తూ ముందుకెళ్తోంది. ఈ కాలం లో ఇండస్ట్రీ లో ఇలాంటి హీరోయిన్స్ దొరకడం చాలా అరుదు అంటూ సోషల్ మీడియా లో నెటిజెన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# అల్లు అర్జున్-అట్లీ సినిమాలో నటించడంపై స్పందించిన మృణాల్..

టాలీవుడ్‌లో 'సీతారామం' సినిమాతో కుర్రాళ్ల మనసు దోచుకున్న మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం క్రేజీ ప్రాజెక్టులతో దూసుకుపోతోంది. కేవలం సినిమాలు మాత్రమే కాదు, మ్యూజిక్ వీడియోలతో కూడా ప్రేక్షకులను అలరిస్తోంది. తాజాగా లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ లో వచ్చిన 'భీగి భీగి' పాటలో మృణాల్ నటించింది. విశేషం ఏంటంటే, ఇందులో తన ఫేవరెట్ కో-స్టార్ దుల్కర్ సల్మాన్‌తో కలిసి ఆమె మరోసారి స్క్రీన్ షేర్ చేసుకుంది. అయితే, ఈ పాట ప్రమోషన్ల సమయంలో మృణాల్ తనపై వస్తున్న ఒక ఆసక్తికరమైన రూమర్‌పై స్పందించి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ - మాస్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో రాబోతున్న క్రేజీ ప్రాజెక్ట్ లో మృణాల్ ఠాకూర్ ఒక కీలక పాత్ర పోషిస్తోందని, ఇప్పటికే షూటింగ్‌లో కూడా పాల్గొందని ప్రచారం జరుగుతోంది. గత కొద్ది రోజులుగా ఈ వార్త సోషల్ మీడియాలో ఒక వార్త తెగ వైరల్ అవుతోంది. తాజాగా, దీనిపై మృణాల్‌ను ప్రశ్నించగా.. ఆమె తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చింది. "అవునా? నిజంగానే నాకా ఛాన్స్ వచ్చిందా? అయితే ఖచ్చితంగా నా కోసం ప్రార్థించండి. ఒకవేళ అది నిజమైతే మాత్రం మనమందరం కలిసి పెద్ద సెలబ్రేషన్ చేసుకుందాం" అంటూ నవ్వుతూ సమాధానమిచ్చింది. మృణాల్ మాటలను బట్టి చూస్తుంటే ప్రస్తుతానికి అల్లు అర్జున్ సినిమాలో ఆమె నటించడం లేదని, అవన్నీ కేవలం రూమర్స్ మాత్రమేనని అర్థమవుతోంది. అది తనకు చాలా సంతోషాన్నిస్తుందని తన మనసులోని కోరికను బయటపెట్టింది. ఇక మృణాల్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం హిందీలో 'దో దివానే షెహర్ మే', 'డెకాయిట్' వంటిచిత్రాలతో ఫుల్ బిజీగా ఉంది.

# సినిమా

## జోరు పెంచిన నిహారిక.. ఈసారి అన్నతో సినిమా..



'కమిటీ కుర్రాళ్లు' సినిమా సక్సెస్‌తో మంచి జోరు మీదున్నారు కొణిదెల నిహారిక. ఆ సినిమా పలు విభాగాలలో గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డులను అందుకుంది. ఆ ఉత్సాహంతో మరిన్ని ప్రాజెక్స్ చేయడానికి ఆమె సిద్ధమవుతున్నారు. అందులో భాగంగా సంగీత్ శోభన్ తో ‹రాకాస› మూవీని నిహారిక నిర్మించింది. అది ఏప్రిల్ 3న విడుదల కాబోతోంది. ఇదిలా ఉంటే... ఇటీవల యదు వంశీ దర్శకత్వంలో ఓ చిత్రాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే! ఇప్పుడామె నుంచి మరో క్రేజీ వార్త బయటకు వచ్చింది.

లతనసోదరుడు వరుణ్ తేజ్‌తో ఓసినిమా నిర్మించడానికి రెడీ అయిందని తెలిసింది. ప్రస్తుతం వరుణ్ తేజ్ 'కొరియన్ కనకరాజు' చిత్రంలో నటిస్తున్నారు. మేర్లపాక గాంధీ ఈ చిత్రానికి దర్శకుడు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ ఏడాది వేసవిలో ఈ చిత్రం విడుదల కానుంది. అయితే ఈ సినిమా తర్వాత వరుణ్ రెండు చిత్రాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. అందులో ఒకటి నిహారిక నిర్మించనున్నారని తెలిసింది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో రానుందని సమాచారం. వరుణ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రెండు చిత్రాల్లో ఒకదానికి అట్లీ దగ్గర అసోసియేట్‌గా పనిచేసిన బాలాజీ దర్శకత్వం వహించనుండగా, స్టోన్ బెంచ్ ప్రొడక్షన్స్ ఈ సినిమాను నిర్మించనుంది. ఈ సినిమా షూటింగ్ ఈ ఏడాదిలోనే మొదలుకానుంది. 'టచ్ చేసి చూడు' ఫేమ్ విక్రమ్ సిరికొండతో చర్చల్లో ఉన్న ప్రాజెక్ట్ ప్రస్తుతానికి హోల్డ్‌లో ఉందని తెలిసింది.

# పద్మ నిజాయితీకి సూపర్ స్టార్ ఫిదా..



సూపర్ స్టార్ రజనీకాంత్ ఒక పారిశుధ్య కార్మికురాలు చేసిన పనికి ఫిదా అయ్యారు. ఆమెను స్వయంగా ఇంటికి పిలిచి మరీ సత్కరించారు. అంతేకాకుండా బంగారు గొలుసు కానుకగా ఇచ్చారు. అసలు ఏం జరిగింది అంటే.. పద్మ అనే మహిళ చెన్నైలో పారిశుధ్య కార్మికురాలిగా పనిచేస్తోంది. ఇటీవల ఆమెకు పని చేస్తుండగా రోడ్డుపై 45 తులాల బంగారం దొరికింది. వేరేవారు అయితే దొరికింది మనదే అనుకోని ఇంటికి తీసుకెళ్తారు. కానీ, పద్మ అలా చేయలేదు. వెంటనే పోలీస్ స్టేషన్ కి వెళ్ళి తనకు దొరికిన బంగారాన్ని పోలీసులకు అప్పజెప్పింది. ఆమె నిజాయితీకి పోలీసులు ఆశ్చర్యపోయారు. పద్మను అభినందించారు. ఇక పద్మ చేసిన పనిని ప్రభుత్వం కూడా అభినందించింది. ఆమె నిజాయితీకి మెచ్చి రూ. లక్ష నగదు బహుమతిని కూడా ప్రకటించింది. అంతేకాకుండా భారత తపాలా శాఖ సైతం ఆమెకు అరుదైన గౌరవాన్ని అందించింది. పద్మ ఫోటోతో కూడిన ప్రత్యేక స్టాంపును విడుదల చేసి ఆమె నిజాయితీని మెచ్చుకుంది. ఈ విషయం తెల్సిన రజనీకాంత్.. పద్మను ఇంటికి పిలిచి మరీ సత్కరించారు. పద్మకు శాలువా కప్పి సత్కరించి, ఆమె నిజాయితీకి గౌరవంగా బంగారు గొలుసును కానుకగా ఇచ్చారు. పద్మ చేసిన పని ఎంతో గొప్పదని అభినందించారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. రజనీ చేసిన ఈ పనిని ఫ్యాన్స్ అభినందిస్తున్నారు. రజనీకాంత్ సినిమాల విషయానికొస్తే ప్రస్తుతం జైలర్ 2 సినిమాతో బిజీగా ఉన్నారు. ఇది కాకుండా మరో రెండు సినిమాలకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అందులో కమల్ హాసన్ నిర్మాణంలో ఒకటి. కమల్ హాసన్ తో మల్టీస్టారర్ ఒకటి. ఈ రెండు కూడా త్వరలో సెట్స్ మీదకు వెళ్ళనున్నాయి.



Pub ished & Owned by Mamidi Somaiah, H.No.3 2 92/27 to 276/506, Rock Town Co ony, B Nagar, Hyd, Rangareddy, Te angana 500068. Printed at E ora Printers, N Nagar, Industria Estate, Uppa , Rangareddy, Te angana. Editor Mamidi Somaiah. Ph No. 9 00933723.RNI No. TE TE . 12/48343